



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





సంపుటి : 23 | సంచిక : 307 | ది. 5-2-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# మోదీ ఎన్నికల స్ట్రాటజీ.. మరోసారి రిపీట్!

**న్యూఢిల్లీ ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో విజయం దక్కించుకునేందుకు అనేక వ్యూహాలు ఉంటాయి. సెంటిమెంటుతో కొందరు.. డబ్బు తో కొందరు చెలరేగుతున్న పరిస్థితి కామన్ అయిపోయింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా పార్టీలు, నాయకులు ఇదే పంథాను అనుసరించాయి. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ.. ఎన్నికల సమయంలో అనుసరించే వ్యూహం చిత్రంగా ఉంటుంది. పైకి చాలా కూల్‌గా ఉంటూనే మరోవైపు.. దాని వెనుక పక్కా వ్యూహం కనిపిస్తుంది. ఇప్పుడు కూడా ఆయన అలాంటి వ్యూహాన్నే అనుసరిస్తున్నారు. ఎన్నికల ప్రచారం ముగియగానే.. గత ఏడాది.. మోడీ.. తమిళనాడులోని వివేకానంద మెమోరియల్‌కు వెళ్లిపోయారు. మూడు రోజుల పాటు అక్కడే ఉన్నారు. సముద్ర స్నానాలు చేశారు. ధ్యానమగ్నులై.. దీక్ష చేప ట్టారు. పూర్తిస్థాయిలో కాషాయ వస్త్ర ధారిపై హిందూ వర్గాల మనసు దోచుకున్నారు. ఇది .. ఆ ఎన్నికల్లో ఓడిపోతుం దని లెక్కలు వేసుకున్న కమల దళాన్ని మరోసారి వికసించేలా చేసిందన్న విశ్లేషణలు రావడం తెలిసిందే. ఇది ఈ ఒక్కసారే కాదు.. గతంలోనూ ఆయన



ఇలానే వ్యవహరించారు. దేశంలో మెజారిటీ ఓటు బ్యాంకుగా ఉన్న హిందువులను తనవైపు తిప్పుకొనే క్రమంలో మోడీ అనుసరిం చే కీలక వ్యూహం ఇదేనని.. మోడీని విమర్శించే వారు తరచుగా చెబుతుంటారు. తాజాగా ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు వచ్చాయి. ఇక్కడ ఎట్టి పరిస్థితిలోనూ విజయం దక్కించుకోవాలని మోడీ నిర్ణయించుకున్నారు. బీజేపీ అయితే.. మరీ గట్టిపట్టుదలతో ఉంది. దేశ రాజధానిలో కమల వికాసం కోసం పరితపిస్తున్నారు. సరిగ్గా ఈ సమయంలోనే మోడీ.. మహాకుంభమేళాకు వెళ్తుండడం గమనార్హం. ఈ నెల 5న అంటే బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. 70 అసెంబ్లీస్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో అదే రోజు ప్రధాని మోడీ మహాకుంభమేళాకు హాజరు కావడం.. ఆయన స్నానం, జపం, ధ్యానం వంటివి ప్రోగ్రాములు నిర్వహించడం వంటివి ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇది ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడం కాకపోగా.. ఎన్నికలను ప్రభావితం చేసే మంత్రంగా ఉంటుందని కమల నాథులు లెక్కలు వేసుకుంటున్నారు. ఢిల్లీలో అగ్రవర్ణాల ఓట్లే ఎక్కువగా ఉండడం.. హిందూత్వ ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో మోడీ చేస్తున్న ఈ మేళా వ్యూహం ఫలించే అవకాశంపై చర్చ జరుగుతోంది.

# రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు : ముఖ్యమంత్రి రేవంత్

- అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- ఎస్సీలను కమిషన్ మూడు వర్గాలుగా విభజించిందన్న ముఖ్యమంత్రి
- 15 శాతం రిజర్వేషన్ను సిఫార్సు చేసిందని వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. కుల సర్వేను మొత్తం నాలుగు భాగాలుగా విభజించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వాటిలో మొదటి మూడు భాగాలను సభలో ప్రవేశపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాలుగో భాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉన్నందున, వ్యక్తిగత గోప్యత చట్టం ప్రకారం దానిని సభలో ప్రవేశపెట్టలేమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏ, బీ, సీ, డీ, ఈ వర్గాలుగా ఉన్న బీసీల మొత్తం జనాభా రాష్ట్రంలో 56.33 శాతంగా ఉందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఓసీలను 20 శాతానికి పైగా చూపించిందని, ప్రస్తుత కుల సర్వే ప్రకారం ఓసీల జనాభా 15 శాతంగానే ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ సర్వేలో బీసీలు 51 శాతంగా ఉంటే, తమ కుల సర్వేలో అది 56 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం అటెండర్లతో కూడా సర్వే చేయించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు గోప్యంగా ఉంచిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆ సర్వేను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. గత ప్రభుత్వ సర్వేతో పోల్చితే తాము చేపట్టిన కుల సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీల శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

**ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి ప్రకటన :** ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను వర్గీకరణ కమిషన్ గుర్తించిందని ఆయన తెలిపారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన చెప్పారు. ఎస్సీ కులాలను గ్రూప్ 1, 2, 3లుగా వర్గీకరించాలని సిఫార్సు చేసిందని, మొత్తం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్ను ఈ మూడు గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు. గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 9 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్ను కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు. గ్రూప్-1లోని 15 ఎస్సీ ఉపకులాల జనాభా 3.288 శాతం, గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాల జనాభా 62.748 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాల జనాభా 33.963 శాతం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# సరికొత్త విధానాలతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు పెంచండి

- పన్ను ఎగవేతలు ఉండకూడదు...అలా అని వ్యాపారులపై వేధింపులు వద్దు
- ఆదాయార్జన శాఖల్లో పనితీరు మెరుగుపడాలి....ఫలితాలు కనిపించాలి
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం



**అమరావతి, ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ పనితీరుతో, సాధారణ లక్ష్యాలతో రొటీన్‌గా పనిచేస్తే ఫలితాలు రావని...వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సిఎం అన్నారు. టెక్నాలజీ వాడకం ద్వారా రెవెన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచాలని సిఎం సూచించారు. వాణిజ్య పన్నుల విభాగంలో పన్ను ఎగవేతలపై అధికారులు చెప్పిన అంశాలపై సిఎం మాట్లాడుతూ....ఏ ఒక్కరూ పన్ను ఎగవేతకు పాల్పడకుండా చూడాలన్నారు. అలా అని వ్యాపారులను వేధింపులకు గురి చేయవద్దని సిఎం సూచించారు. వనరులు, ఆదాయ వృద్ధిపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

**ఇప్పటికే గాడిన పడాలి..** సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆర్థిక వనరులు ఎంతో కీలకమని...దీన్ని దృష్టిలో పెట్టుకుని రోజువారీ ప్రోగ్రెస్ చూపేలా ఆదాయార్జన శాఖల్లో అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని....ఆదాయం కోసం ప్రజలపై అదనంగా భారం మోపలేమని... ఆదాయార్జనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడం మినహా మరొక మార్గం లేదని సిఎం అన్నారు. కేంద్రం నుంచి నిధుల విషయంలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను కలిసి గంటా 45 నిమిషాల పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించానని, ఈ తపనంతా రాష్ట్రం కోసమేనని సిఎం అన్నారు. అధికారులు కూడా దీన్ని అర్థం చేసుకుని పనిచేయాలని సిఎం సూచించారు.

**రాష్ట్ర రెవెన్యూ ఆదాయం అంచనా రూ.1,02,154 కోట్లు:** రెవెన్యూ రాబడులపై అధికారులు సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2023-24 సంవత్సరానికి వాణిజ్య పన్నుల విభాగంలో మొత్తం రూ.41,420 కోట్లు రాగా...ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.41382 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ విభాగంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో వృద్ధి ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విధంగా గతేడాదితో పోల్చితే నూతన ఎక్సైజ్ విధానం కారణంగా ఈ శాఖలో ఆదాయం పెరుగుతుందని అధికారులు వివరించారు. ఇకపోతే మైనింగ్ శాఖలో ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రెవెన్యూ పెరగలేదని అధికారులు వివరించారు. కోర్టు కేసుల పరిష్కారం, అనుమతుల మంజూరు వంటి చర్యల ద్వారా మైనింగ్ శాఖలో ఆదాయాన్ని పెంచాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి ఉన్న మైనింగ్ వనరుల దృష్ట్యా...ఈ విభాగంలో అత్యధిక ఆదాయం రావాలని సిఎం అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యాట్, జీఎస్టీ, ఎక్సైజ్, వృత్తి-వాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం స్వల్పంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మొత్తంమ్మీద 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.1,02,154 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. ఆదాయార్జన విషయంలో ఇకపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తానని... అధికారులు శాఖలను బలోపేతం చేసుకుని ఫలితాలు చూపాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఐటీ ఉన్న ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయం తెలియాలని చంద్రబాబు చెప్పారు

- ఆ ఆలోచనతోనే మాదాపూర్‌లో అవధాన సరస్వతీ పీఠానికి స్థలం ఇచ్చారు
- అవధానం బతకాలని నాడు నన్ను గుర్తించి ప్రోత్సహించింది చంద్రబాబు
- సీఎం చంద్రబాబు పాలన సుభిక్షంగా సాగుతుంది...అన్ని కార్యక్రమాలు విజయవంతం అవుతాయి:- మాడుగుల నాగఫణి శర్మ


**NOTICE**

IN THE HON'BLE COURT OF THE III ADDL SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA

O.S.NO.186/2024

Between:
Sri Nidhi Developers Rep.by it's Managing Partner, Mulapuru Dharmaterja, Vijayawada. ... Plaintiff

AND

Vadigina Dhanalakshmi and Other's. ... Defendants

To
2nd Defendant:
Vadigina Leela Surya Srinivasarao, S/o. late Sampoorna chadra rao, Resident of D.No. 40-25-10, Jastivari Street, Patamata lanka, Vijayawada -520015
4th Defendant :
Varudu Sudharani, W/o. Rambabu, Resident of D.No.20/259, Paraspeta, Chilakalapudi, Machili patnam, Krishan District-521002
The above named Plaintiff filed the above suit against the Defendants for the Suit amount, and other reliefs and the said Suit was posted to 10-02-2025 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.
(By Order of the Court)
CH.AJAY KUMAR,
Advocate
Jadagamvari Street
Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444.
Vijayawada,
dt 01-02-2025.



**NOTICE**

IN THE HON'BLE COURT OF THE III ADDL SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA


I.A.NO.254/2024
IN
O.S.NO.186/2024

Between:
Sri Nidhi Developers Rep.by it's Managing Partner, Mulapuru Dharmaterja, Vijayawada. ... Petitioner/Plaintiff

AND

Vadigina Dhanalakshmi and Other's ... Respondents/Defendants

To
2nd RESPONDENT:
Vadigina Leela Surya Srinivasarao, S/o. late Sampoorna Chadrarao, Resident of D.No.40-25-10, Jastivari Street, Patamata lanka, Vijayawada-520015
4th RESPONDENT:
Varudu Sudharani, W/o. Rambabu, Resident of D.No.20/259, Paraspeta, Chilakalapudi, Machili patnam, Krishan District-521002
The above named Petitioner filed the above Petition against the Respondents for to pass orders of conditional attachment before the Judgment by directing the Respondent 2 and 3 to furnish adequate security for the suit amount, costs of the suit,interest etc., and the said petition was posted to 10-02-2025 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.
(By Order of the Court)
CH.AJAY KUMAR,
Advocate
Jadagamvari Street
Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444.
Vijayawada,
dt 01-02-2025.


**అమరావతి,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత లేరని ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు, మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు. చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందని...ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు. రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఊహించారని అన్నారు. ఐటీ కంపెనీలతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చంద్రబాబు నాయడు చెప్పారని అన్నారు. ఈ ప్రాంతం అంతా ఐటీ కంపెనీలతో, ఐటీ ఉద్యోగులతో నిండిపోతుంది...దేశ, విదేశాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేస్తారు. అలాంటి ఈ ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లివిరియాలి. ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటుకు స్థలం మంజూరు చేశారని నాగఫణి శర్మ అన్నారు. పెద్ద పెద్ద ఐటీ సంస్థల మధ్యలో మన తెలుగు సంస్కృతి ఉండాలని ఆయన చేసిన ఆలోచన వల్లనే నాడు అక్కడ అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు చేసినట్లు నాగఫణి శర్మ తెలిపారు. ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ....చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని... ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు.

# సమిష్టి కృషితోనే రాష్ట్రానికి మేలు

- రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇకముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమిష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ కు నిధులు తెచ్చుకోగలిగామని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని లోకేష్ అభినందించారు. అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్ తో సహా అనే సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని లోకేష్ అన్నారు.

# తిరుమలలో కనులపండువగా రథసప్తమి వేడుకలు

- పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు
- రాష్ట్రవ్యాప్తంగా రథసప్తమి వేడుకలు
- తెల్లవారుజాము నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**తిరుమల/శ్రీకాకుళం,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** జగతికి వెలుగులు పంచే దినకరుడి పండుగ రథసప్తమి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. దీంతో దేవాలయాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. తిరుమలలో ఈ వేడుకలు కనులపండువగా సాగుతున్నాయి. ఇవాళ సప్త వాహనాలపై శ్రీవారు భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఇందులో భాగంగా తొలుత సూర్యప్రభ వాహనంపై తిరుమాడవీధుల్లో మలయప్ప స్వామిని ఊరేగించారు.

**ప్రత్యేక ఏర్పాట్లు చేసిన టీటీడీ..** అంతకుముందు టీటీడీ అధికారులు వాయువ్య దిశలో సూర్యప్రభ వాహనాన్ని నిలిపి సూర్య కిరణాలు తాకిన వెంటనే వాహన సేవలను ప్రారంభించారు. తిరుమలేశుడ్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. చలి, ఎండ, వర్షానికి ఇబ్బంది లేకుండా గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. 130 గ్యాలరీల్లో ప్రత్యేకంగా ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. భక్తులకు నిరంతరాయంగా టీ, కాఫీ, పాలు, మజ్జిగ, మంచినీరు, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర, పొంగలి అందిస్తున్నారు . గ్యాలరీల్లోకి చేరుకోలేక బయట ఉన్నవారి కోసం ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మాడవీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాల పర్యవేక్షణకు సీనియర్ అధికారులకు విధులు కేటాయించారు. శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి నుంచే ఆదిత్యుడి దర్శనం కోసం భక్తులు పొటెత్తారు. స్వామివారికి దేవాలయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వినయ్ చంద్ పట్టు వస్త్రాలను సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు, గౌతు శిరీష తదితరులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నాలుగు వరకు భక్తులకు నిజరూప దర్శనం కల్పించనున్నారు. అరసవల్లి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు.

# వైభవంగా కొమ్మనబోయిన - పెరుగు వారి వివాహ మహోత్సవ వేడుక



**గుంటూరు, ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** సీనియర్ పోలీసు అధికారి, నరసరావుపేట డిఎస్పి శ్రీ కొమ్మనబోయిన నాగేశ్వరరావు - శ్రీమతి సుబ్బాయమ్మ దంపతుల కుమారుడు చి. అభిలాష్ కుమార్..... శ్రీ పెరుగు భాస్కరరావు - శ్రీమతి జయలక్ష్మి దంపతుల కుమార్తె చి. ల. సౌ. ప్రవల్లిక ల వివాహం సోమవారం తెల్లవారుజామున నరసరావుపేట మెగా కన్వెన్షన్ హాలులో వైభవోపేతంగా జరిగింది. బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, పలు రంగాలు, పలు ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఆర్.ఈ.ఎఫ్. జాతీయ కో - ఆర్డినేటర్ గా జి. నాగభూషణం



**అనంతపురం,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కో - ఆర్డినేటర్ గా జి నాగభూషణం ను ఆర్.ఈ.ఎఫ్. వ్యవస్థాపకులు పోతుల నాగరాజు నియమించారు. జాతీయ స్థాయిలో రిజర్వేషన్ల పరిరక్షణ కోసం, రాజ్యాంగ హక్కుల కోసం, చట్టసభలలో బి. సి.రిజర్వేషన్ కోసం జరిగే కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగుల భాగస్వామ్యం చాలా కీలకం కాబట్టి ఆ దిశగా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్.ఈ.ఎఫ్.)ను విస్తరణ చేయడానికి ఈ నియామకం ఉపయోగపడుతుందని సంస్థ వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలనుండి రిజర్వేషన్ వర్గాల సంక్షేమము, అభివృద్ధి కోసం, రిజర్వేషన్ ఉద్యోగుల సమస్యల కోసం పని చేస్తున్న అనుభవం ఉన్న నాగభూషణం సేవలను గుర్తించి జాతీయ ప్రయోజనాల కోసం నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల రిజర్వేషన్ ఉద్యోగులు నాగభూషణం కి అభినందనలు తెలిపారు.

# అంగన్వాడీల సమస్యలపై రాష్ట్రపతి ముర్ముకు లేఖలు

- ఐసిడిఎస్ బడ్జెట్ కుదింపు పేదల పిల్లలకు, గర్భిణీలకు నష్టం



**కాకినాడ, ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో గత పదేళ్ల నుండి కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిర్లక్షాన్ని ప్రశ్నిస్తూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముగారు కలుజేసుకోని పరిష్కరించాలని కోరుతూ జిల్లాలో ఉన్న అంగన్వాడీ టీచర్, ఆయాలు 4వేల మంది లేఖలు పంపిస్తున్నట్లు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్( సిఐటియు అనుబంధం) సిఐటియు కార్యాలయంలో పత్రికా సమావేశంను జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడాల పద్మావతి, ఎరుబండి చంద్రవతిలు నిర్వహించారు. అంగన్వాడీలకు గ్రాడ్యుటి చెల్లించాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని ఆదేశాలు ఇచ్చినా కూడా బిజెపి ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానం తీర్పును కూడా బేఖాతరు చేస్తుందని విమర్శించారు. దీనిని నిరసిస్తూ దేశవ్యాప్త ఉద్యమాన్ని నడపబోతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే గౌరవనీయ రాష్ట్రపతి ముర్మ కలగజేసుకుని సుప్రీంకోర్టు తీర్పుని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దేశవ్యాప్తంగా అంగన్వాడీలందరూ లేఖలు పంపుతున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ బడ్జెట్ ప్రతి సంవత్సరం కుదించబడుతుందని, దీనివల్ల పేద, దళిత, బహుజన పిల్లలకు, గర్భిణీలకు అందే పౌష్టికాహారం దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా మట్టి ఖర్చులు మినహా ఏ ఒక్కటీ అమలు చేయలేదని దీని కోసం ఈ నెల 17, 18, 19 తేదీలలో ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ, వేతనాలు ధరలకు అనుగుణంగా పెంచాలని, యాప్ల పనిభారన్నీ తగ్గించాలని డిమాండ్ చేస్తూ అన్ని ప్రాజెక్టు ఆఫీసుల ముందు ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీలను 4వతరగతి ఉద్యోగులుగా క్రమబద్ధీకరించి, గ్రాడ్యుటి చెల్లించాలని, ఐసిడిఎస్ను సంస్థాగతం చేయాలని పద్మావతి చంద్రావతిలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు దాడి బేబీ, రాజేశ్వరి, ఎస్తేరు రాణి, వీరమణి, సుజాత, జ్యోతి, బుల్లెమ్మ, మేరీ సమాధానం, నీరజ, ఎస్ రాణి, శుభరత్నం తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా-ప్రాణం మిన్న : కమిషనర్ భావన



**కాకినాడ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** కాకినాడ రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ రహదారి భద్రతా మాసోత్సవాలు-2025 అవగాహనా కార్యక్రమం స్థానిక పాత బస్టాండ్ డా.బీఆర్. అంబేద్కర్ భవనంలో జరిగింది. జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ కె. శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.వాహనదారులు వేగం కన్నా ప్రాణాలకు ప్రాధాన్యత ఇచ్చి తమ ప్రయాణాలు కొనసాగించాలని సూచించారు. నగరంలో అనేక రహదారులపై ఆటోలు, ఇతర వాహనాలు ఇష్టానుసారంగా కాకుండా క్రమపద్ధతిలో నిలుపుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నివారణకు అనేక చర్యలు చేపట్టామని వాహనదారులు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ సీఐ ఎన్. రమేష్ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సకాలంలో సమీప ఆసుపత్రులలో చేర్పించి చికిత్స అందించాలని కోరారు.రోడ్డు ప్రమాదంలో బాధితులకు సాయం చేస్తున్న వారిపై ఎటువంటి ఒత్తిడులు ఉండవని, సాక్ష్యాలు, కోర్టులు తదితర అంశాలపై నిబంధనలు పూర్తిగా రద్దు చేశారని, ప్రమాదం జరిగిన వెంటనే బాధితునికి చేసే సాయంపై ప్రభుత్వం తగిన పారితోషికం అందిస్తుందని అన్నారు. డిటివో మాట్లాడుతూ నిబంధనలు మేలుచేసేందుకే ఉన్నాయని వాటిని ప్రతి వాహనదారుడు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మోటారు వాహన ఇన్స్పెక్టర్లు హరనాధ్ రెడ్డి, మురళీకృష్ణ, లక్ష్మీ కిరణ్, గౌరీశంకర్, సాయిబాబా, మెడికల్ ఆఫీసర్ డా.పద్మావతి, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు, యజమానులు తదితరులు పాల్గొన్నారు.



**""ఆత్మీయ సోదరులు""**

**విజయవాడ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్**

-విజయవాడ, ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :

# ట్రినిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన ర్యాలీ




**పిఠాపురం,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ట్రినిటీ హాస్పిటల్స్ పవర గ్రామం నుండి పిఠాపురం పాదగయ దేవాలయం,ఉప్పాడ బస్టాండు వరకు క్యాన్సర్ వాకథాన్ను నిర్వహించారు. ఈ సమావేశంలో చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ కౌశిక్ హరి మాట్లాడుతూ రానున్న రోజుల్లో క్యాన్సర్ పెద్ద సవాలుగా మారనుందన్నారు. ట్రినిటీ హాస్పిటల్ మెరుగైన చికిత్స అందించడం కోసం క్యాన్సర్ను ముందస్తుగా గుర్తించడం కోసం డిస్కౌంట్ రేట్లలో స్క్రీన్ టెస్టులను అందిస్తోంది. ప్రజలు బాబాలను నమ్మే బదులు,ప్రారంభ దశలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని, మరణాల నిష్పత్తిని తగ్గించడానికి మెరుగైన చికిత్స పొందేందుకు ఆసుపత్రిని సందర్శించండి.క్యాన్సర్ వాకథాన్లో ఎన్డీయే కూటమి పార్టీలు అంటే భాజపా,టీడీపీ,జనసేన నాయకులు ఆదిత్య, పైడా కాలేజీ లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.ట్రాఫిక్ను నియంత్రిస్తూ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందించింది. అలాగే ప్రెస్ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి తమ పూర్తి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఇతర వైద్యులు డా.మురళీకృష్ణ, డా.వై.రాజా, డా.మోహన్ విజయ్, డా.టి.అజయ్, డా.బాలు,కిషోర్,రిక్కీ గూటం పాల్గొన్నారు.

# మయూరి శ్యామ్ చే అన్నదాన కార్యక్రమం



**గూడూరు,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గూడూరు పట్టణం గమల్లపాలెంలో ఉన్న యెప్మా సౌజన్యముతో మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసత గృహంలోని నిరాశ్రయులకు నెలలో ఒక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ తొందరలో ఎండాకాలం ప్రారంభం అవుతుంది కాబట్టి మీరందరూ వృద్ధులు కనుక తగు జాగ్రత్తలు తీసుకొని జీవితాన్ని ఆనందంగా గడపాలని , అదేవిధంగా నేను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ గారి దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ & బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది.

# శారీరక ఆరోగ్యం మానసిక ఆరోగ్యం పై ఆధారపడి ఉంటుంది





**గుంటూరు,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** శుచికరమైన ఆహా రం మంచి ఆరోగ్యంతో పాటు ఆరోగ్యకరమైన ఆలోచనలను రావడానికి దోహదం చేస్తుందని టి జె పి యస్ పి జి కళాశాల మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ యు రవి కుమార్ చెప్పారు. అదే విదంగా విద్యార్థులు సమయ పాలన పాటించడం,ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకో వడం, మనల్ని బలహీనలు అంటూ వెనుకకు లాగే మనుషలకు దూరంగా ఉండటం, సామాజిక మాధ్యమాలను మన అభివృద్ధి కి మాత్రమే ఉపయోగించడం, మన పూర్వికుల మంచి ఆహారపు అలవాట్లను కొనసాగించడం, వ్యాయామాన్ని దినచర్యలో భాగంగా చేయడం,పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన విషయాలు తెలుసులోవడం, సామాజిక సేవా కార్యక్ర మాలలో పాలు పంచుకోవడం,మన సంప్రదాయాల లో ఉన్నటువంటి కొన్ని కార్యక్రమాలు కలిసి జరుపుకోవడం, సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవడం వంటి చర్యలవలన మంచి ఆరోగ్యం, చక్కని ఆలోచనలు వస్తాయని పేర్కొన్నారు.స్థానిక టి జె పి యస్ కళాశాల ఆంగ్ల విభాగం వారి ఆధ్వర్యంలో ఈరోజు "ఆరోగ్యకరమైన మనస్తత్వం & వ్యక్తిత్వం " అనే అంశం పైన అతిధి ఉపన్యాసం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి తెలియచేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఏ.భానుమురళి ఆంగ్ల విభాగాదిపతి జి భాగ్యమ్మ, పి నాగమ ణి, కుమారి వై అమూల్య, ఆర్ జయ శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి దోహదం చేసే ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం వారికి అభినందనలు తెలియచేశారు.

# పిన్నమనేని సిద్ధార్థ కళాశాల ఆధ్వర్యంలో బాపులపాడు జడ్పీహెచ్ స్కూల్ నందు క్యాన్సర్ పై అవగాహన సదస్సు





**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** మంచి ఆహారపు అల వాట్లు కలిగి ఉండటం దూమపానం, గుట్కా నమలడం వంటి చెడు అలవా ట్లకు దూరంగా ఉండటం వలన క్యాన్స ర్ బారిన పడకుండా ఉండవచ్చని, పిన్నమనేని సిద్ధార్థ కళాశాల కమ్యూ నిటీ ప్రధాన వైద్యులు (హెచ్ ఓ డి) డాక్టర్ జె రవి కుమార్ తెలిపారు. ప్రప ంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల లో విద్యార్థుల కు క్యాన్సర్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించా రు. 8,9, 10 తరగతుల బాల బాలికలకు విడి విడిగా అవగాహన కల్పించారు. వేలేరు ప్రాంతీయ వైద్యులు డాక్టర్ సాయి కిరణ్ మాట్లాడుతూ తొలి దశ లో క్యాన్సర్ ను గుర్తిస్తే తేలిక గా నివారించ వచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు టీ వీ నాగేశ్వరావు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఎం పి హెచ్ ఈ ఓ సూర్యనారాయణ, వైద్య విద్యార్థులు సాకేత్, భరత్, మోషీనా, విజయశ్రీ, పాల్గుని, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ లో వాసవి విద్యార్థులకు ఉద్యోగాలు



**పెడన,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** దేశంలోనే దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ లో శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి.వీరికి 3.6 లక్ష రూపాయల వార్షిక ప్యాకేజీ అమలు చేయనున్నారు. కళాశాలలో ఈసీఈ 4 వ సంవత్సరం చదువుతున్న పూజిత జాహ్నవి ప్రియాంక లకు ఇన్ఫోసిస్ ఈ అవకాశాన్ని కల్పించింది.ఏపీ టీఎ ద్వారా సంస్థ వీరిని ఎంపిక చేసింది. ఈ ముగ్గురు విద్యార్థులకు కళాశాల కార్యదర్శి తాడేపల్లి మెహర్ బాబా కరస్పాండెంట్ కాకి కుమార్ బాబు డైరెక్టర్ దోసపాటి బాబా ప్రిన్సిపాల్ బి ఆర్ ఎస్ రెడ్డి అభినందించారు.

# శ్రీ అభయాంజనేయస్వామి స్వామి దేవస్థానం లో అన్న ప్రసాద వితరణ చేసిన సీతారామ పాత్రుడు



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణకు చేశారు. ఈ అన్నదాన వితరణకు విశాఖపట్నం కు చెందిన మాకిన సీతారామ పాత్రుడు సహకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పితాని తారకేశ్వర రావు మరియు ఆలయ సిబ్బంది అర్చకులు సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే...

- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం....
- ఉమ్మడి కృష్ణాజిల్లా పూర్వ కలెక్టర్ ఎండి ఇంతియాజ్



**విజయవాడ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, విద్యార్థుల తలరాతను మార్చుదే చదువు ఒక్కటేనని ఉమ్మడి కృష్ణాజిల్లా పూర్వపు కలెక్టర్ ఎం.డి. ఇంతి యాజ్ అన్నారు.డెమొక్రటిక్ పిఆర్టియు ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతున్న ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేద్దాం అనే కార్యక్రమాన్ని విజయవాడ గవర్నర్ పేట సి.వి.ఆర్,హై స్కూల్ మంగళ వారం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఇంతియాజ్ మాట్లాడుతూ డెమొక్రటిక్ పిఆర్టి యు వంటి ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాల లలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. గత 13 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సేవాదళ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తూ మరో పక్క సామాజిక బాధ్యత తో రక్తదాన శిబిరాలు వరద బాధితుల సహాయ కేంద్రాలు పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఉచిత స్టడీ మెటీరియల్ ప్రతిభా పురస్కారాలు, జాషువా అవార్డులు,డాక్టర్ ఏపీజే కలాం యంగ్ సైంటిస్ట్ పురస్కారాలు నిర్వహిస్తూ ఎన్నో విద్యా సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం ,అభినందనీయమన్నారు. డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ డి. శ్రీను మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవాదళ్ సమాజం లో ఉపాధ్యాయ ల గౌరవాన్ని పెంచిందని ఉపాధ్యాయుడు తరగతి గది తో పాటు సమాజ నిర్మాణం లో కీలక పాత్ర వహిస్తాడని అనేక సందర్భాల్లో ర-ుజువు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో కె.వి,జనార్దన్ రావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్, కిషోర్,ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం,నెహ్రూ,రాజు, పీఆర్టియు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, వెంకట రెడ్డి, శిరీష,నాగిని, ఎ. శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

# ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ దినోత్సవం



**ఉయ్యూరు, ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల ఇన్చార్జి చైర్ పర్సన్ మండవ జయదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులతో క్యాన్సర్ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించడంతో పాటు హాస్పిటల్ ఇన్ పేషెంట్లకు బ్రెడ్డు పండ్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకర్స్ జిల్లా డిప్యూటీ గవర్నర్ పోగిరి రామ వాకర్స్ జిల్లా వైద్య ఆరోగ్య విభాగం చైర్మన్ డాక్టర్ ఎస్. తిరుమలరావు, జోన్ చైర్ పర్సన్ నెల్లి రాంబాబు, ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోడే సాంబశివరావు, సెక్రటరీ తరకటూరి చంటిబాబు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆరేపల్లి నెహ్రూ, బాల ప్రసాద్, మహదాసు రాజు, కోటిరెడ్డి, కోదండరామిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మహీధర్ హాజరయ్యారు.

# ఏఎస్డీ కళాశాలలో కేన్సర్ అవగాహనా సదస్సు..



**కాకినాడ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** స్థానిక అన్నవరం సత్య దేవి మహిళా డిగ్రీ కళాశాల (ఏఎస్డి) కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. డాక్టర్ సలాది రత్న మౌనిక ( మెడికవర్ హాస్పిటల్ ) మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రాధమిక దశలో గుర్తిస్తే నియంత్రణ సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్డి కళాశాల ప్రిన్సిపల్ వి. అనంతలక్ష్మి కె.ఝాన్సీ లక్ష్మి, కన్వీనర్ ఆఫ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఎన్.పి వి లక్ష్మీదేవి నెంబర్ ఆఫ్ ఉమెన్ ఎంపవర్మెంట్,లెక్చరర్ ఇన్ కామర్స్, వివేకానంద సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు కె .తాతారావు, జిల్లా అధ్యక్షులు పి.వి సత్యమూర్తి, జిల్లా కార్యదర్శి కె. సురేష్, జిల్లా ట్రెజరర్ బృందావనం బెహరా, జాయింట్ సెక్రెటరీ పి. విజయ మాళివిక,విద్యార్థులు, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేగం తగ్గించండి - ప్రాణాలు కాపాడండి



**నందిగామ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సును ఆర్ టి ఓ అధికారులు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీవో ఎం పద్మావతి మాట్లాడుతూ స్కూల్ బస్సులు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు .ప్రతి బస్సు నందు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు .మోటార్ వాహన తనిఖీ అధికారిని ఎం పూర్ణిమ మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితుల్లో కూడా పరిమితిని మించి స్కూల్ బస్సులో విద్యార్థులను ఎక్కించరాదని, అదే విధంగా డ్రైవర్ కు కనీసం ఐదు సంవత్సరాలు అనుభవం ఉండాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి బి.ఎస్.కె ప్రభాకర లింగం, నారాయణ టెక్నో స్కూల్, కాకతీయ అపోలో స్కూల్, శ్రీవిద్య స్కూల్, చైతన్య స్కూల్ డ్రైవర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం పై జగన్ బొమ్మ..!

- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమా లేక జగన్ ప్రభుత్వమా..?




**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని, శివాపురం గ్రామ సచివాలయం పై ఇంకా మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి బొమ్మ ఉండటం తో గ్రామస్తులు గాని, అదారిన పోతున్న ప్రజలు జగన్ బొమ్మను విడూరంగా చూస్తున్నారు.రాష్ట్రం లో ఎన్నికలు జరిగి 164 సీట్లతో మహాకూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని 8 నెలల నుండి రా ష్ట్రాని పరిపాలిస్తున్న, ఇంకా ప్రభుత్వ అధికారులు జగన్ పాలనే అనుకుంటానికి శివాపురం సచివాలయం పై జగన్ బొమ్మే నిదర్శనం, పంచాయతీ రాజ్ శాఖ, సచివాలయ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం పై సచివాలయం కార్యదర్శి ని ఫోన్ ద్వారా అడుగగా నేను రెండు నెలలు సెలవు పెట్టాను నాకు తెలియదు అన్నారు.సచివాలయం లో ప్రస్తుత ముఖ్య మంత్రి ఫోటో ఉంచాలి, అన్ని ప్రభుత్వ అధికారులకు తెలియదా లేక గెలిచిన ప్రజా ప్రతినిధుల మంచితనమే దీనికి కారణమా..? అని గ్రామాలల్లో ప్రజలు చెప్పుకుంటున్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో తాగునీటి ఫ్రీజర్ వితరణ...

**టెన్త్ విద్యార్థులకు ప్లాంక్స్ , పెన్స్, అందించిన బ్యాంకు మేనేజర్.**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 4 (వార్తప్రభ)** గరీపేట గ్రామ పంచాయితీలోనీ బ్యాంక్ ఆఫ్ బరోడా, దత్తత గ్రామంగా ఎంచుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు, మంగళవారం బ్యాంక్ ఆఫ్ బరోడా వారు పాఠశాల యందు, విద్యార్థులకు తాగునీటి సౌకర్యార్థం, వేడి మరియు చన్నీటి ఫ్రీజర్ను వితరణ గా ఇచ్చారు . భవిష్యత్తులో విద్యార్థుల అవసరాల కొరకు బ్యాంక్ ఆఫ్ బరోడా ముందుంటుందని మేనేజర్ కృష్ణకాంత్, అసిస్టెంట్ మేనేజర్ మాలోతు అరుణ, క్యాషియర్ సునీల్, రిషి,తెలిపారు విద్యార్థుల భవిష్యత్తు అవసరం దృష్టిలో ఉంచుకొని, ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, బ్యాంకు సిబ్బంది తో పాటు, నునావత్ లీల ప్రధానోపాధ్యాయురాలు, మాజీ సర్పంచ్ మాలోత్ రాములు, స్థానికులు,నర్సింగ్ బిక్షం,గంగుల తిరుపతి యాదవ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు - వేల గొంతులు భారీ ర్యాలీని విజయవంతం చేయండి.

**ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు**



భద్రాద్రి కొత్తగూడెం **ఫిబ్రవరి 4 (వార్తప్రభ)**ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు భారీ ర్యాలీ ను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగ సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం రామవరం మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో గోడ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగల ఆత్మగౌరానికి సంబంధించిన ఈ లక్ష డప్పులు వేల గొంతులో భారీ ర్యాలీని విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ జర్నలిస్టు సోదరులు డబ్బుకుతో హైదరాబాద్ రావాలని పిలుపునిచ్చారు. ఇదే మనకు అంతిమ పోరాటమని దీనిపై ఎవరు అశ్రద్ధ చేద్దున్నారు. ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టే విధంగా, డప్పుకుల మోతతో హైదరాబాద్ దద్దరిలే విధంగా రాజకీయ నాయకుల గుండెల్లో డప్పులు మూతలతో భయం పుట్టి వర్గీకరణకు ను తక్షణమే చేయాలని అందరు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొయ్యడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా కార్యవర్గ సభ్యులు బరిగెల భూపేష్,ఈ. మొగిలి, సాక్షి శేఖర్ ,మొగిలిపాక మురళీకృష్ణ ,తాంద్ర రాజకుమార్, దూడపాక వికాస్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల రక్షణకే బాల రక్షా భవన్. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 4 (వార్తప్రభ)** బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా,శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నాను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ మరియు చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ స్థానాలకునామినేషన్లు

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

**కరీంనగర్, ఫిబ్రవరి 04:** (వార్తప్రభ)మెదక్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఇద్దరు, టీచర్ స్థానానికి ఒక్కరు నామినేషన్లు వేశారు.

# “అనురాగ్” స్పెషల్ స్కూల్ క్యాలెండరు ను ఆవిష్కరించిన డా. శివరాం ప్రసాద్













**కాప్రా, ఫిబ్రవరి 4 (వార్తప్రభ)**కాప్రా, యెల్లారెడ్డి గూడ లో కల “అనురాగ్” మానసిక దివ్యాంగుల పాఠశాలను గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ అకాడమిక్ డీఎంఈ డా. శివరాం ప్రసాద్ సందర్శించారు. తదుపరి పాఠశాల లోని ప్రత్యేక పిల్లల తరగతి గదులను వీక్షించి, వారికీ ఇచ్చే ప్రత్యేక బోధనా పద్ధతులను గురించి వివరించమని స్పెషల్ ఎడ్యుకేటర్స్ ని అడిగి తెలుసుకున్నారు. తమ “అనురాగ్” మానసిక వికలాంగుల పాఠశాలకు విచ్చేసిన డాక్టర్ శివరాం ప్రసాద్ కు “అనురాగ్” ఫౌండర్ డా. రామ్ మరియు డా. మణికంఠ లు పుష్పగుచ్ఛములను బహూకరించి శాలువాతో సత్కరించారు. తదుపరి అనురాగ్ స్పెషల్ స్కూల్ 2025 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. రామ్ మాట్లాడుతూ తమ విలువైన సమయమును కేటాయించి విచ్చేసినందులకు డాక్టర్ శివరాం ప్రసాద్ కు సంతోషాన్ని మరియు కృతజ్ఞతను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమములో గాంధీ మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభయ “హస్తం” అందించిన నెల”కంటి” చూపు!!

**● సేవా నక్షత్రంగా మెరుస్తున్న జ్యోతి గాంధీ ఫౌండేషన్ ● కాంగ్రెస్ లీడర్ పుట్టినరోజున చిన్నారులకు పాకెట్ మనీ ● ముసి ముసి నవ్వులతో శుభాకాంక్షలు తెలిపిన ప్రైమరీ కిడ్స్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 4 (వార్తాప్రభ ప్రతినిధి)**అభయ “హస్తం” అందించిన నెల”కంటి” చూపు సేవా సమాజానికి మార్గదర్శకంగా నిలిచినది. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా గుర్తింపు పొందిన నెలకంటి రాము తన జన్మదినం సందర్భంగా జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చిన్నారులకు పాకెట్ మనీ అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..... సేవా నక్షత్రంగా మెరుస్తున్న జ్యోతి గాంధీ ఫౌండేషన్ పాకెట్ మనీ కార్యక్రమం ద్వారా చిన్నారుల అవసరాలను తీరుస్తూ గొప్ప మనసును చాటుకుంటున్నది అని ప్రశంసించారు. కేక్ కట్ చేసిన నాయకులు రాముకు ముసి ముసి నవ్వులతో ప్రైమరీ కిడ్స్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ తులసి, టీచర్లు, జర్నలిస్టులు దయానంద్ గాంధీ, గడ్డం సంతోష్ రాజ్ గౌడ్, రంగు తిరుపతి గౌడ్, సేవా కార్యక్రమం కారుకులు రాము, తన మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ మిస్టర్ రియాజ్!!

**● అబద్ధపు ప్రచారాన్ని కార్మికులు విశ్వసించరు ● ఎమ్మెల్యేను, ఐఎన్టీయూసీని విమర్శించే నైతిక హక్కు లేదు ● ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్**

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 4 (వార్తాప్రభ ప్రతినిధి)**ఖబడ్దార్ మిస్టర్ రియాజ్ అని హెచ్చరించారు ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్. కార్మికుల పక్షాన పోరాటం చేస్తున్న ఐఎన్టీయూసీ పైన, కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడుతున్న రామగుండం ఎమ్మెల్యే పైన మాట్లాడే నైతిక హక్కు తనకి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎంఎస్ తరపున రియాజ్ అహ్మద్ చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని కార్మికులు విశ్వసించరు అని తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. ఐఎన్టీయూసీ అధినేత జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టియుసి నాయక వర్గం కార్మికుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తున్నదని తెలిపారు. సమస్యల పరిష్కారం చూపడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు అరగంటి కృష్ణ, బేబీ శ్రీను ఉన్నారు




# ‘గీ” పంచాయితీ ఒడిశేటట్టు లేదు!!

**● బతుకులపై కాటేస్తున్న మారుపేర్ల మచ్చ ● సింగరేణి బాధితులకు బిజెపి, బిఆర్ఎస్ మద్దతు ● ఓ సార్లు జరంత రోదన, వేదన పరిష్కరించండి**






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 4 (వార్తాప్రభ ప్రతినిధి)**“గీ” పంచాయితీ ఒడిశేటట్టు లేదు. అవును ఇది ముమ్మాటికి నిజమే అనిపిస్తున్నది. సింగరేణి సంస్థలో మారుపేరుతో పనిచేసి సంస్థ ఉత్పత్తికి, అభివృద్ధికి చెమట చిందించిన ఆనాటి కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదు. విజిలెన్స్ ఎంక్వయిరీ పేరిట సంస్థను తప్పుదోవ పట్టించే విధంగా ఉద్దేశ్య పూర్వకంగా మారుపేర్లతో ఉద్యోగం చేశారని విజిలెన్స్ ఇచ్చిన రిపోర్టు ద్వారా వందలాదిమంది డిపెండెంట్ నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు రావడం లేదు. తాజాగా బాధితులంతా ఒక జట్టుగా కలిసి చలో హైదరాబాద్ అంటూ పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రగా బయలుదేరిన బృందానికి గోదావరిఖనిలో సంఘీభావం తెలుపుతూ పూర్తి మద్దతునిస్తున్నాయి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు. ఈ మేరకు మంగళవారం బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరుకంటి చందర్ వారికి స్వాగతం తెలిపి సంఘీభావంతో వారి డిమాండ్లకు మద్దతు తెలిపారు. కచ్చితంగా సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం మారుపేరుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని మీడియా సాక్షిగా డిమాండ్ చేశారు. ఓసార్లు జరంత మా రోదన, వేదన పరిష్కరించండని సింగరేణి మారుపేర్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**కాప్రా, ఫిబ్రవరి, 04:(వార్తా ప్రభ)**ఉప్పల్ నియోజకవర్గం, కప్రా ఒకటవ డివిజన్ నేతాజీ నగర్ చౌరస్తా లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో భాగంగా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ కి, 12 లక్షల లోపు ప్రతి యొక్క ఉద్యోగికి పన్ను రాయితీ కల్పించినందుకు పధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో కాప్రా ఒకటవ డివిజన్ భారతీయ జనతా పార్టీ నాయకులు, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఎ.వినోద్, కాప్రా డివిజన్ అధ్యక్షులు ఎం.శాంతి కిరణ్, నాగరాజు గుప్త, సడుగు మహేంద్ర రెడ్డి, సకిలం రాజు, దీపక్ దేశాయ్,నిత్యానంద్, రవిసీతారాం, దుర్గా ప్రసాద్, వై. టి. శ్రీనివాస్, సోమేశ్వర్, రాజు వంశరాజ్, లింగరి హరీష్, ధర్మేష్, సుధేష్ కుమార్, నవీన్, నరేష్, మరియు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## అవగాహనతోనే క్యాన్సర్ దూరం!!

**● మారుతున్న జీవనశైలి అనారోగ్యానికి దారి ● ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం ప్రధాన కారణం ● సింగరేణి ఆర్జీవన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.పద్మ**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 4 (వార్తాప్రభ ప్రతినిధి)** క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సింగరేణి ఆర్జీవన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.పద్మ అన్నారు. ఈ మేరకు మంగళవారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ మాట్లాడుతూ....మారుతున్న జీవనశైలి కారణంగా సమాజంలో క్యాన్సర్ వ్యాధి తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. ప్రజల నిత్య జీవన విధానంలో ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం, మెరుగైన ఆరోగ్య అలవాట్లను పెంపొందించుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. నిరంతర వ్యాయామం, చక్కని ఆరోగ్య అలవాట్లను పాటించడం ద్వారా క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చు అని అన్నారు.

## అమెరికా టు రామగుండం వయా ఫేస్ బుక్!!

**● “వాట్సాప్”లో వైరల్ అవుతున్న ప్రశ్నల వీడియోలు ● విహెచ్ఆర్ సేవలు ఒకవైపు.. మాటలు మరోవైపు ● సమస్యల పరిష్కారం కోసమై పెరుగుతున్న తపన ● లక్ష్యసాధనలో నిర్మితమవుతున్న (హార్డ్ వర్క్) దారి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 4 (వార్తాప్రభ ప్రతినిధి)**అమెరికా టు రామగుండం వయా ఫేస్ బుక్. గత రెండు సంవత్సరాలుగా ఇదే తంతు జరుగుతున్నది. “వాట్సాప్”లో వైరల్ అవుతున్న ప్రశ్నల వీడియోలకు ఆదరణ లభిస్తున్నది. వివరాల్లోనికి వెళితే.... వీహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్.ఆర్.ఐ. అమెరికా నివాసి వ్యాళ్ళ హరీష్ రెడ్డి రామగుండం నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా, ఏ ఆపద వచ్చినా, తన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు. కుల, మత, జాతి, పేద, ధనిక వర్గ బేధాలు లేకుండా ఆపన హస్తం అందిస్తున్నారు. అంతేకాకుండా ప్రజా సమస్యల పైన కూడా తన గలం ద్వారా డిమాండ్లను తెలియజేస్తున్నారు. సాఫ్ట్ కార్నర్ తో , విషయ పరిజ్ఞానంతో ప్రజా ప్రతినిధులను అధికారులను ప్రశ్నిస్తున్నారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న స్థానికులలో ఎంతోమంది తనకు అభిమానులుగా మారారు అంటే అతిశయోక్తి లేదు. సమస్యల పరిష్కారం కోసమై పెరుగుతున్న తపనను చూసి తాను నిర్మించిన ఫౌండేషన్ లో సభ్యులుగా చేరి సహాయ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆపన్న హస్తం కోరి వచ్చేవారి వివరాలు సేకరించి నేరుగా వారిని కలిసి పేదల అవసరాలను తీరుస్తున్నారు హరీష్ రెడ్డి సహకారంతో. మరి లక్ష్యసాధనలో నిర్మితమవుతున్న (హార్డ్ వర్క్) దారి ఎటు పోతుందో కాలమే నిర్ణయిస్తుంది.

## పాల్వంచ పట్టణ మైనార్టీ అధ్యక్షురాలిగా షేక్ ఫర్జానా తస్లీమా నియామకం



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 4 (వార్తప్రభ)**పాల్వంచ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ పాల్వంచ మండల అధ్యక్షురాలిగ షేక్ ఫర్జాన తస్లీమా ను నియమిస్తు జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహిముద్ ఖాన్ నియామక పత్రం అందిచారు. డీసీసీ అధ్యక్షులు, తెలంగాణ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాలతో షేక్ ఫర్జానను నియమించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాల్వంచ మైనారిటీ అధ్యక్షురాలు ఫర్జాన మాట్లాడుతు తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ఇచ్చినందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతు వారి నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా మైనార్టీల అభ్యున్నతికి పాటుపడతానని, తన నియామకానికి సహాయ సహకారాలు అందించిన జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ఎండి గౌసుద్దీన్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, పట్టణ మైనార్టీ కార్యదర్శి ఖాజా, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు జముల రాజశేఖర్, షేక్ కరీం ఖాద్రి, జావిద్, అఫ్జల్, మహిళ నాయకులు అస్మా, హసీనా, మున్ని, జమీల, మాలం, రేష్మ, షబానా, షైనాజ్, రేష్మ, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అసెంబ్లీకి జగన్...క్రెడిట్ కూటమిదేనా ?

వైసీపీ అధినేత జగన్ ఈసారి బడ్జెట్ సమావేశాలకు అసెంబ్లీకి రావాలని నిర్ణయించుకున్నారు అన్న వార్తలు వైరల్ అవుతున్నాయి. ఏపీలో టీడీపీ నాయకత్వాన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పూర్తి స్థాయిలో బడ్జెట్ ని ప్రవేశపెట్టబోతున్నారు. దాంతో ఈసారి సమావేశాలు కీలకంగా మారనున్నాయి. ఈ సమావేశాలలోనే రాజకీయంగా దూకుడు చూపించేందుకు అవకాశాలు ఉంటాయని వైసీపీ అధినాయకత్వం భావిస్తోంది. ముఖ్యంగా సంక్షేమ పధకాల విషయంలో కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదని విమర్శలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని అంటున్నారు. అసెంబ్లీకి తొలినాళ్ళలో వెళ్ళడం కంటే ఇపుడు వెళ్ళడమే మేలు అని వైసీపీ అధినాయకత్వం భావిస్తోంది. టీడీపీ కూటమి ప్రభుత్వం మీద ప్రజలకు ఒక క్లారిటీ అయితే ఇప్పటికే వచ్చిందని అందువల్ల ప్రతిపక్షంగా తాము నిలదీసినా అది సమంజసమని జనాలు భావిస్తారని కూడా అంచనా వేస్తున్నారు. సరైన సమయంగా దీనిని భావించే వైసీపీ అధినాయకత్వం అసెంబ్లీకి వెళ్ళాలని అనుకుంటోంది అంటున్నారు. అయితే దీనికి సంబందించి పూర్తి స్థాయిలో వైసీపీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఎటూ అసెంబ్లీకి వైసీపీ అధినేత జగన్ రావడానికి సిద్ధంగా ఉన్నారని భావించే ఉప సభాపతి రఘురామ అరవై రోజులు అనర్హత వేటు అన్న కామెంట్స్ చేశారా అన్నది కూడా చర్చకు వస్తోంది. వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీకి హాజరు కావడం అన్నది అంటూ జరిగితే ఆయన అనర్హత వేటు విషయంలో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పుకుంటారా అన్నది కూడా ఉంది. అంతే కాదు వైసీపీ అసెంబ్లీకి వచ్చే విషయంలో ఈసారి ఎలాంటి డెసిషన్ తీసుకుంటుందో చూడడానికి ఇది వ్యూహాత్మమైన ఆలోచనగా చేశారా అన్న చర్చ కూడా సాగుతోంది. అయితే అసెంబ్లీకి జగన్ రావాలని లేకపోతే ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు అవుతుందని కూటమి నేతలు చెబుతున్నప్పటికీ అసెంబ్లీకి వస్తే ఎవరికి మేలు అంటే కచ్చితంగా అది వైసీపీకే మైలేజ్ ని ఇస్తుంది అని అంటున్నారు. అసెంబ్లీలో నాలుగు పార్టీలు మాత్రమే ఉన్నాయి. అందులో మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. దాంతో విపక్ష స్థానం వైసీపీకే ఉంది. వైసీపీ ఆ విధంగా ఈ అడ్వాంటేజ్ ని అనుకూలంగా చేసుకుంటే కచ్చితంగా ఆ పార్టీకి పొలిటికల్ గా మైలేజ్ దక్కుతుందని అంటున్నారు. అంతే కాదు జనాలు సైతం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని విపక్షం ప్రశ్నించాలని కోరుకుంటారు. అటు వైపు అధికార పక్షం మీద ఒత్తిడి పెట్టాలని కూడా ఆశిస్తారు. ఆ రకంగా విపక్ష పాత్రను వైసీపీ పోషిస్తే కనుక జనాలలో వైసీపీకే ప్లస్ అవుతుందని అంటున్నారు. మరి వైసీపీ అసెంబ్లీకి నిజంగా రావడం అంటూ జరిగితే కూటమికి ఆ క్రెడిట్ వెళ్తుందా లేదా అన్నది పక్కన పెడితే రాజకీయంగా సరైన సమయంలో సరైన నిర్ణయం వైసీపీ తీసుకుంది అన్నది అంతా భావిస్తారు అంటున్నారు.

## ఈ నెల 4 నుండి 25 తేదీ వరకు అవతార్ మెహెర్ బాబా 131 వ జన్మదినోత్సవ వేడుకలు.




విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ సెంటర్ నియోజకవర్గ పరిధిలోని ముత్యాలంపాడు లోని అవతార్ మెహెర్ బాబా సెంటర్ లో బాబా 131 వ జన్మదిన వేడుకలు మంగళవారం వైభవంగా ప్రారంభించారు. జే.ఎస్.ఎన్ . సుబ్రహ్మణ్యం, (హైదరాబాద్) ముఖ్య అతిథిగా పాల్గొని సప్తవర్ణ పతాకం ఎగరవేసి ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరము ఆయన మాట్లాడుతూ.. మెహెర్ బాబా 1940 లోని, 1954 లోను విజయవాడ లో గడిపిన సమయం ఆయన చేసిన కార్యక్రమాలు గురించి వివరించారు. అలాగే అప్పుడు మెహెర్ బాబా భక్తులు బాబా జన్మదినోత్సవాలు ఎలా నిర్వహించారనే విషయాన్ని గుర్తుచేశారు. ఈ వేడుకలో బాబా భక్తులు అభిమానులు ప్రేమికులు పాల్గొన్నారు.


## కూకట్ పల్లి అట్టగుట్ట సొసైటీలో రస ఫుడ్ కోర్టు ఏర్పాటు

**ప్రముఖ సినీ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్లచే ప్రారంభం...**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి4(వార్తప్రభ):** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల అడ్డగుట్ట సొసైటీలో నూతనంగా ఏర్పాటు చేసిన రస ఫుడ్ కోర్ట్ ను సినీ హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్,టి యూ డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ లు కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అభిరుచులకు అనుగుణంగా రుచికరమైన వంటకాలను అందించే దిశగా ఫుడ్ కోర్ట్ లు వెలియడం, వాటిని ప్రస్తుతం యువత ఉపాధి మార్గంగా ఎంచుకొని ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. మంచి వంటకాలను అందించే ఏ హోటల్ కైనా ఆదరణ ఉంటుందని, శుచి శుభ్రత పాటించే విషయంలో నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కోర్టు యజమాని ఫిరోజ్ ఖాన్, అహ్మదుల్లా ఖాన్, మధు కోక తదితరులు పాల్గొన్నారు.

## విలువైనది విశ్వాసము



దేవునిపై విశ్వాసము
భక్తికదే ఆధారము
దండలోని దారంలా
గుండెకు రక్షణ కవచము
నమ్మకమే లేకుంటే
అంతా అతలాకుతలము
బంధాలకు విఘాతము
అభివృద్ధికి అవరోధము
అవిశ్వాసం పెనుభూతము
చేయును బ్రతుకులు నాశనము
అనుబంధాలు అంతమై
అగును శిథిలం సమస్తము
ఎదిగేందుకు విశ్వాసము
అగును విజయ సోపానము
సాహస కార్యాలకదే
మృత సంజీవని సమము
అన్నింటికీ కేంద్రము
అవనిలోన విశ్వాసము
అదే గనుక క్షీణిస్తే
సృష్టి అగును సమాప్తము

**గద్వాల సోమన్న**
**,9966414580**

# అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం

**అవగాహన ర్యాలీ నిర్వహించిన వైద్యులు**




**మచిలిపట్నం ఫిబ్రవరి 4 (వార్తప్రభ)** మంగళవారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మెడికల్ సూపర్నెంట్ ఆశలత ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా మచిలీపట్నం పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ సిబ్బంది క్యాన్సర్ అవగాహన కార్యక్రమం ను కోనేరు సెంటర్ నిర్వహించారు. అనంతరం నగర వీధుల్లో ర్యాలీ చేశారు."ప్రతిరోగి గెలవాలి ప్రతి ప్రాణం నిలవాలి" అనే నినాదం తో ఈ ర్యాలీ కోనేరు సెంటర్ నుండి రాజా గారు సెంటర్, రేవతి సెంటర్, రామానాయుడు పేట మీదుగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వరకు చేపట్టారు. పింగళి వెంకయ్య ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్ విద్యార్థులు నగర వీధుల్లో క్యాన్సర్ అవగాహనపై నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ఆశలత మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో క్యాన్సర్ వ్యాధి ముఖ్యమైనదని ప్రతి పదిమందిలో ఒకరు క్యాన్సర్ వ్యాధితో మరణిస్తున్నారని అన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తిస్తే సులభంగా చికిత్స చేసుకొని, ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా మహిళలు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని ముందుగానే వ్యాధిని నిర్ధారించడానికి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఉచిత ప్రత్యేక స్క్రీనింగ్ టెస్ట్ విభాగం ఏర్పాటు చేశామని తెలిపారు. మగవారు చెడు వ్యసనాలతో సిగరెట్టు , ఆల్కహాల్ తాగడం వల్ల క్యాన్సర్ బారిన పడుతున్నారని వీటికి దూరంగా ఉండటం తో క్యాన్సర్ ను నివారించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, హాస్పిటల్ ఆర్ఎంఓ నిరంజన్, డి సి హెచ్, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# కె ఎల్ రావు పార్క్ లో యాంఫి థియేటర్ ఏర్పాటు చేయండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు ఆహ్లాదంగా సమయాన్ని గడిపే కేవల్ రావు పార్క్ లో మరింత అహ్లాద భరితంగా చేసేందుకు యాంఫి థియేటర్ ను ఏర్పాటు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా చిట్టినగర్ వద్ద గల కేవల్ రావు పార్క్, సూర్యారావుపేట, వన్ టౌన్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేవల్ రావు పార్క్ లో యాంఫి థియేటర్ను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత అహ్లాదాన్ని అందించాలని, పార్క్ లోపల ఉన్న మరమ్మతులను సత్వరమే పూర్తి చేసి, పార్కు విచ్చేసిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, నిత్యం రద్దీగా ఉండే ఈ పార్క్ లో ప్రజల సౌకర్యార్థం వాహనాలు నిలిపేందుకు ఒక ప్రత్యేకమైన ప్రాంతానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. వరదల్లో పాడైపోయిన ఇండోర్ స్టేడియం ను, పునరుద్ధరిస్తున్న పనులను పరిశీలించారు. ఇండోర్ స్టేడియంలో గల ఫ్లోరింగ్ నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పార్క్ లో జరుగుతున్న లైటింగ్ పనులను పరిశీలించి, మరమ్మతులు వేగవంతం చేయాలని అన్నారు. కే ఎల్ రావు పార్కు ముఖద్వారమును మరింత అందంగా అభివృద్ధి పరచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బందర్ రోడ్డు, సూర్యారావుపేట ప్రాంతాల్లో అన్ని పర్యటించి పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గాంధీజి మహిళా కళాశాల వద్ద గల అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. నిర్ణీత టోకెన్ నెంబర్లు ఇస్తున్నారా, ఆహార నాణ్యత, కిచెన్ పరిశుభ్రత, అన్న క్యాంటీన్లో గల త్రాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ వంటి విషయాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించి నోడల్ ఆఫీసర్లు అందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలు ఎటువంటి ఇబ్బంది కలకుండా చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాక్ రాంకింగ్ లో అవినీతి ఆరోపణలు ఆందోళనకరం

**● సిబిఐ దర్యాప్తు వేగవంతం చేయాలి ● నిజాలను నిష్పాక్షికంగా వెల్లడించాలి ● రాష్ట్ర ఎబివిపి కార్యదర్శి వై వెంకట గోపి డిమాండ్**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుంటూరులో కె. ఎల్, యూనివర్సిటీ యొక్క నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) - న్యాక్ (ఎన్ ఏ ఏ సీ)ఉన్నత స్థాయి ర్యాంకింగ్ వ్యవహారం సంబంధించి వచ్చిన అవినీతి ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యా సంస్థలోని ఉన్నతస్థాయి ఉద్యోగులు, అదేవిధంగా న్యాక్ బృందం లోని సభ్యులను సిబిఐ అరెస్టు చేయడం వంటి పరిణామాల పట్ల ఆంధ్రప్రదేశ్ ఎబివిపితీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తోందని రాష్ట్ర కార్యదర్శి వై వెంకట గోపీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మొత్తం ఘటనపై విచారణను నిష్పాక్షికంగా, వేగవంతంగా పూర్తి చేసి, నిజానిజాలుబయటపెట్టాలని ఎబివిపి డిమాండ్ చేస్తోందన్నారు.న్యాక్ పనితీరుపై తరచూ వస్తున్న విమర్శలు, ఆరోపణలకు సంబంధించి, సమూల మార్పులు చేయాలని, న్యాక్గ్రేడింగ్ విధానానికి సంబంధించి సంస్కరణలు తీసుకువచ్చి, సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని ఎబివిపి నిరంతరం డిమాండ్ చేస్తూనే ఉంది.నాణ్యత లేని విద్యాసంస్థలకు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) ఎక్కువ గ్రేడింగ్ ఇస్తోంది అన్నఆరోపణలు గత కొన్ని నెలలుగా విద్యారంగంలో తరచూ వినిపిస్తూ ఉన్నాయి. గుంటూరులోని విద్యాసంస్థకు ర్యాంకింగ్ కు సంబంధించి వచ్చిన అవినీతి ఆరోపణలపై సిబిఐ బృందం చేపట్టిన చర్యలు ఈ ఆరోపణలలో వాస్తవాలు ఉన్నాయన్న విషయంచెపుతూనే తప్పు చేసే విద్యా సంస్థలు, ఉద్యోగులు తప్పించుకోలేరు అన్న విశ్వాసాన్ని పాదుకొల్పుతోందని ఎబివిపి భావిస్తోంది.నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్కు సంబంధించిన ఆరోపణలపై విచారణ వీలైనంత త్వరగా పూర్తి చేయడం ద్వారా కఠిననిర్ణయం తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తోంది.న్యాక్ లో అవినీతి జరుగుతోంది అన్న ఆరోపణలు చాలా కాలంగా వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ వ్యవహారానికిసంబంధించిన మొత్తం అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను సీబీఐ బయటపెట్టాలి అని ఏబీవీపీ డిమాండ్ చేస్తున్నదనివిద్యారంగంలో అవినీతికి తావు లేదని, నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ పనితీరు, గ్రేడింగ్ సిస్టమ్ మరియుఇతర సంబంధిత అంశాలపై భాగస్వామ్య పక్షాలతో విస్తృతంగా చర్చించిన తర్వాత, అవినీతికి ఆస్కారం లేని రీతిలో సమూలమార్పులు చేయాలని, సంస్కరణలను తీసుకు రావాలని ఏబీవీపీ తరుపున డిమాండ్ చేస్తున్నామనిరాష్ట్ర కార్యదర్శి వై వెంకట గోపి అన్నారు.

# ప్రపంచ కేన్సర్ డే సందర్భంగా - కేన్సర్‌పై అవగాహన సదస్సు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లోకళాశాలలో మంగళవారం ఐ.సీ.సీ విభాగ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ.రమాదేవి అధ్యక్షతన ప్రపంచ కేన్సర్డే సందర్భంగా బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు కేన్సర్పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ క్లినికల్ ఆనాలజిస్ట్ డాక్టర్ అనిల పటిబండ్ల (అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్,విజయవాడ) మాట్లడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ను ఎదుర్కొనే లక్ష్యంలో భాగంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ప్రపంచవ్యాప్తంగా 2025 క్యాన్సర్ డేను యునైటెడ్ బై యూనిక్ అనే స్లోగన్ తో క్యాన్సర్కు వ్యతిరేకంగా పోరాటంలోవ్యక్తిగత, రోగి కేంద్రీకృత సంరక్షణ యొక్క విలువలను ప్రతిబంబించేలా ప్రతి రోగి యొక్క ప్రత్యేక అవసరాలకు చికిత్సనుఅందించే లక్ష్యంతో అవగాహన కల్పిస్తుందని తెలియజేశారు.క్యాన్సర్ మహమ్మారి వివిధ రూపాలలో ప్రవేశిస్తుందని ముఖ్యంగా మహిళలలో శారీరకంగా వచ్చే మార్పులనుగమనిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అలానే 40 సంవత్సరాలు దాటిన ప్రతి స్త్రీ శారీరక మార్పుల విషయంలోతగు పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కుటుంబాలలోని ఒక్కో వ్యక్తికి ఒక్కో రూపంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదాలుఉన్నాయని అందుకు ముందస్తుగా జాగ్రత్త వహించాలని, క్యాన్సర్ అవగాహన అంశాలను అందరూ సమిష్టిగా తోటి వారికి తెలియపరచాలనే ఉద్దేశంతోనే యునైటెడ్ బై యునిక్ అనే ప్రతిపాదన చేశారని తెలిపారు. సమృద్ధి పోషణ గలమంచి ఆహారాన్ని తీసుకున్నప్పుడే ప్రతి వ్యక్తి భౌతికంగా శక్తివంతంగా, మానసికంగా మంచి ఆలోచనా శక్తితో దృఢత్వాన్నికలిగి ఉంటారని, నిత్య జీవనంలో ఎదురయ్యే ఎలాంటి మానసిక, శారీరక రుగ్మతలనైనా సునాయాసంగా ధైర్యంగాఎదుర్కొనవచ్చు అని మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు, బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు పాల్గొన్నారు.

## భర్త ను హతమార్చడానికి చూస్తున్న భార్య




**మచిలిపట్నం ఫిబ్రవరి 4 (వార్తప్రభ)**మచిలీపట్నం కాలేఖాన్ పేట కు చెందిన నాయుడు సాయి బాబా తన భార్యతో ప్రాణహాని ఉందని ఇనకుదు రుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సేకరించిన వివరాలు ప్రకారం నాయుడు సాయిబాబా కాలేఖాన్ పేట లో నివాసం ఉంటున్నాడు. రొయ్యల చెరువు వ్యాపారం చేస్తూ ఆర్థికంగా బాగా స్థిరపడ్డాడు. తన కుమారులకు పెళ్లిళ్లు చేసి సెటిల్ చేశాడు. ప్రస్తుతం వయస్సు రీత్యా 70 సంవత్సరాలు వచ్చి వృద్ధాప్యం లో ఉన్నాడు. వయస్సులో ఉన్న సమయంలో ఆర్థికంగా కొంత 5 ఎకరాల పొలము, డబ్బును సంపాదించుకున్నాడు.వృద్ధాప్యంలో ఉన్న సాయిబాబు తన భార్య కు భారంగా మారడంతో భార్య నిత్యం వేధిస్తూ ఉంది. సాయిబాబు సంపాదించిన ఆస్తిపై కానీ అతని డబ్బు పై కానీ భార్య పెత్తనం చేస్తూ భర్త కనీస అవసరాలకు కూడా డబ్బులు ఇవ్వటం లేదు, పైగా నిత్యం భర్తకు సేవ చేయవలసిన వస్తుందని భావిస్తుంది. ఇటీవల భర్తపై విసుగు చెందుతూ చీటికిమాటికి తిడుతూ ఉంటుంది. భార్యకు భారంగా మారిన భర్తను చూసి ఇతని అడ్డు తొలగించుకోవాలని, భర్త చనిపోతే ఆయన పేరు పై ఉన్న ఆస్తి కూడా మొత్తం తనకే చెల్లుతుందని దురుద్దేశంతో ఆమె, భర్త తినే ఆహార పదార్థాలలో విషం పెట్టి చంపడానికి ప్రయత్నం చేస్తుందని భర్త ఆరోపిస్తూ ఇనకుదురు పేట పోలీస్ స్టేషన్లో భార్యపై ఫిర్యాదు చేశాడు.

## వరిలో ఎలుకల నివారణకు చర్యలు తీసుకోండి



**చేజర్ల ఫిబ్రవరి 04 (వార్తాప్రభ)** మాముదురు మరియు తూర్పుపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి శశిధర్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలుకల వలన వరి పంట లో చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. దాని నివారణ కొరకు సామూహిక ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. దీనికి ప్రభుత్వం ఉచితంగా బ్రోమోడైలీన్ మందు ఇస్తుందని అది ఎలా పెట్టాలో డెమో చూపించారు.అలాగే రైతులు వేసిన పంటలన్నింటినీ చేయించుకోవాలని తెలిపారు.ధాన్యం అమ్ముకోవాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీను నితీష్ మరియురైతులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు శక్తివంతమైన సాధనం

**రీసోర్స్ పర్సన్ డాక్టర్ సుహైల్ అహ్మాద్ బట్**



**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 4 :- (వార్తా ప్రభ ప్రతినిధి)**కృత్రిమ మేధస్సు అనేది కేవలం ఒక సాధారణ పదం కాదని, ఇది మార్కెటింగ్ నిపుణులు, వినియోగదారుల ప్రవర్తనను విపులంగా అర్థం చేసుకోవడానికి, అదనపు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడే శక్తివంతమైన సాధనం అని విట్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో అధ్యాపక సభ్యుడు డాక్టర్ సుహైల్ అహ్మద్ బట్ అన్నారు. మార్కెటింగ్‌లో కృత్రిమ మేధస్సు పాత్ర అనే అంశంపై మంగళవారం కేబీఎన్ కళాశాలలో బీబీఏ విద్యార్థులకు జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లో పోటీతత్వాన్ని కొనసాగించడానికి మార్కెటింగ్ వ్యూహాల్లో ఏఐ సాంకేతికతను సమగ్రపరచడం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ఆయన వివరించారు. కూడా ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎస్కేపీవీవీ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ, వాణిజ్యం మరియు నిర్వహణ విభాగాధిపతి ఎన్.హేమంత్ కుమార్, అధ్యాపకులు, బీబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో తృతీయ స్థానంలో లుంబిని విద్యార్థులు ప్రతిభ

**చేజర్ల ఫిబ్రవరి 04 (వార్తాప్రభ)** జిల్లా స్థాయిలో జరిగిన ఎమ్ఎంటిఎస్ఈ పరీక్షలో తృతీయ స్థానంలో లుంబిని విద్యాలయం నిలిచింది.ఆ పాఠశాల విద్యార్థులు కూరపాటి హిమవర్ణ కొమ్మి లక్ష్మి ఉడతా అనూష లకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లు మరియు లుంబిని యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేము వివరించే బోధనా పద్ధతులు పిల్లలు బాగా అర్థం చేసుకుని మండల నియోజకవర్గ జిల్లా స్థాయిలో రాణిస్తూ పాఠశాల పేరు ప్రఖ్యాతలను నిలబెడుతున్నారని విద్యార్థులను కొనియాడారు.లుంబిని యాజమాన్యం కరస్పాండెంట్ పి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు పలు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో ప్రతిభ కనపరుస్తూ పాఠశాలకు గుర్తింపును తీసుకురావడంలో వారి ప్రయత్నం చాలా గొప్పదని తల్లిదండ్రులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అనేక రకాల బోధనా పద్ధతులను విద్యార్థులకు వివరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.



# నవమల్లెతీగ 2025 మీడియా డైరీని ఆవిష్కరించిన చినజీయర్ స్వామి





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నవమల్లెతీగ మాసపత్రిక ప్రచురించిన 2025 మీడియా డైరీని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం జీయర్ స్వామి మాట్లాడుతూ సర్వులకూ ఉపకరించే సమాచారం ఈ డైరీలో ఎంతో వుందన్నారు. సనాతర ధర్మ పరివ్యాప్తిలో భాగంగా విజయకీలాద్రిపై జరిగే బ్రహ్మోత్సవాల సమాచారం భక్తులకు తెలియపరచడంలో మీడియా వారు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ వెంకటాచారి, నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టులు యేమినేని వెంకటరమణ, చొప్పా రాఘవేంద్రశేఖర్, ఆనంద్, కుర్రా సురేష్ బాబు పాల్గొన్నారు. ఇదిలావుండగా విజయవాడ నగరంలోని (ఏ డి సి పి) అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు గుణ్ణం రామకృష్ణ ని సూర్యారావు పేట పోలీసు స్టేషన్ ప్రాంగణంలోని ఏ డి సి పి కార్యాలయంలో కలిసిన మల్లెతీగ సాహిత్య మాసపత్రిక టీమ్ మల్లెతీగ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 డైరీ తొలి కాపీని అందించారు. ఈ కార్యక్రమంలో మల్లెతీగ టీమ్ తో పాటుగా సీనియర్ జర్నలిస్టు జి వి రంగారెడ్డి పాల్గొన్నారు.

## అగ్రహారం బ్రిడ్జి ను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 4 (వార్తప్రభ)**పట్టణంలోని జగ్గయ్యపేట నుండి ముక్త్యాల వెల్లె రోడ్డు ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగళవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా వరద నీటిలో ఈ బ్రిడ్జి ఇబ్బందులకు గురైనదని, రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేల మంది ప్రజలు,భక్తులు ఈ బ్రిడ్జి పైనుంచి ముక్త్యాల ప్రయాణం చేస్తూ మరియు కోటిలింగాల క్షేత్రాలకు వెళ్తారు. కనుక ఈ బ్రిడ్జ్ మరమ్మత్తులను పర్యవేక్షిస్తున్నామని కొంత మొత్తం వాణిజ్య సముదాయాల నుంచి సి .ఎస్ .ర్ నిధులు కేటాయించాలని కోరామని, అలాగే కలెక్టర్ లక్ష్మీశా కి కూడా బ్రిడ్జ్ మరమ్మత్తులపై నిధులు మంజూరు చేయాలని కోరియున్నామని,ఇప్పటికే వినతి పత్రం అందజేశామని తెలియజేశారు. శివరాత్రి లోపు ప్రజలకు,భక్తులకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేసి రవాణా సౌకర్యం పూర్తిస్థాయిలో కేటాయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎలమంచిలి రాఘవ, వార్డ్ కౌన్సిలర్స్ ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వర రావు, గింజుపల్లి వెంకట్రావు, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు మరియు నాయకులు మల్లెల కొండయ్య, దువ్వల రామకృష్ణ, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెలిగొండ సాధన తోనే మస్తానయ్యకు నివాళి

**మస్తానయ్య స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ**





**కనిగిరి ఫిబ్రవరి 4 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో మంగళ వారం ఘనంగా కీర్తిశేషులు మస్తానయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కందుకూరు రోడ్డు లోని మస్తానయ్య స్మారక స్థూపం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సంతాప సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత వర ప్రసాదిని వెలుగొండ ప్రాజెక్టు సాధన తోనే మస్తానయ్యకు ఘనమైన నివాళి అని నారాయణ అన్నారు. పామూరు ప్రాంత బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతర పోరాటం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. మస్తానయ్య ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు అందరూ కృషి చేయాలని ఎంఎల్ నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్డి మౌలాలి, పోతుల ప్రభాకర్, పాలపర్తి మస్తాన్ రావు, ఆకుల మోహన్ రావు, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, ఇవి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల ఔట్ ఫాల్ డ్రైన్ సమస్య పరిష్కారం సూత్ర దారి కేశినేని చిన్నికు ప్రత్యేక ధన్యవాదాలు.....

**తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనేక సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న అవుట్ఫాల్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించినందుకు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ చిన్ని కి ప్రజలు ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు. పార్లమెంట్ సభ్యుల ఆదేశాలతో ఔట్ఫాల్ట్ డ్రైనేజీ సమస్యను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లాహ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి ఫోర్ మెన్ బంగ్లా నైజాం గేట్ ప్రజలు అవుట్ఫాల్ డ్రైనేజీతో ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇటు మున్సిపల్ కమిషనర్ తో అటు రైల్వే అధికారులతో పార్లమెంట్ సభ్యులు మాట్లాడి ఏదైతే డ్రైనేజీ వాటర్ వెళ్లకుండా తూములు అడ్డుపడుతున్నాయో ఆ తూములను తొలగించే విధముగా కృషిచేసిన పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని కి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారని ఈ డ్రైనేజీ తుములు రైల్వే గోడ లోపల ఉన్నందున రైల్వే అధికారులు మునిసిపల్ కార్మికులను లోపలకు అనుమతించకపోవడం వలన తూముల్లో చెత్త ఇరుక్కుపోయి డ్రైనేజీ నీరు ఫోర్ మెన్ బంగ్లా వైపు అలాగే నైజాం గేటు వైపు ఇళ్లలో వచ్చే ప్రమాదం ముంచుకొస్తున్న తరుణంలో చిన్ని స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా చేసి పనులను పర్యవేక్షించమని తనను ఆదేశించడం తో అక్కడే ఉండి పనులను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పార్లమెంట్ సభ్యుల కు సమాచారం అందజేయడం జరిగిందని మొహమ్మద్ ఫతావుల్లా అన్నారు. అలాగే విజయవాడ మున్సిపల్ కమిషనర్ కి రైల్వే అధికారులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ అధ్యక్షుడు ముహమ్మద్ జాహెద్, తమేం అన్సార్, శంకర్,ఫిరోజ్, గౌస్ , బడేషా, పవన్, దూండీ, శిలార్,తదితరులు పాల్గొన్నారు.

## భీమలి పోలీసులు వేధింపుల నుంచి మమ్మల్ని రక్షించండి

- నెల్లూరు జిల్లాలో జరిగిన ఆత్మహత్య కేసులో భీమిలి లో ఉన్న మా కుటుంబాన్ని వేధిస్తున్నారు..!!
- విలేకరుల సమావేశంలో బాధితురాలు సూర్య కుమారి ఆవేదన



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నెల్లూరు జిల్లా కలిగిరి,ప్రాంతానికి చెందిన యువతితో తన కుమారుడికి పెళ్లి చేయడం జరిగిందని,పెళ్లయిన నాటి నుంచి తన కుమారుడిని తీవ్రంగా వేధిస్తూ వేరే కాపురం పెట్టాలని ఇబ్బంది పెట్టడం జరిగిందని. బాధితురాలు సూర్యకుమారి భవానిపురం లో వేదిక ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తన ఆవేదన వ్యక్తంచేశారు. గత కొన్నాళ్లుగా తాము ఏ విధంగా నరకయాతన పడుతున్నాం తమ కోడలి చేస్తున్న చిత్రహింసలు..తిరిగి తమ పైన కేసులు పెట్టి... వేధిస్తున్నట్టుగా దిశ కేసు పెట్టి వేధించారని..తన మనవడుకు ,తన కుమారుడికి ఏవో మందు బిల్లలు వేసి ఈ తరుణంలోనే తాము ఆస్పత్రిలో చేర్పించి వారిని సురక్షితంగా రక్షించిన సందర్భాలు ఉన్నాయని నెల్లూరు జిల్లా కలిగిరి ప్రాంతంలో తమ వియ్యంకుడు బట్ట శ్రీనివాసరావు నెల్లూరు జిల్లా కలిగిరిలో గతేడాది డిసెంబర్ 25 తేదీన మరణిస్తే అక్కడ అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. వియ్యంకుడు చావుకి మీరే కారణం అంటూ భీమిలి పోలీసులు మమ్మల్ని మా కుటుంబాన్ని వేధింపులకు గురిచేసి కేసు నమోదు చేశారు, నా కుమారుడిని నా కుటుంబ సభ్యులను పోలీసులు ప్రతిరోజు స్టేషన్లకు పిలిపించడం వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయటం వారిని చిత్రహింసలు పెట్టడం భీమిలి పోలీసులు చేశారని విలేకరుల సమావేశంలో సూర్యకుమారి కన్నీటిపర్వతం అయ్యారు. భీమిలి లో తాము గౌరవ మర్యాదలతో మెలిగే తమ కుటుంబం తమ కోడలి చేసే చేష్టల వలన తీవ్ర మానసిక వేదనతో పాటు వీరితో చేతులు కలిపిన కొంతమంది పోలీస్ అధికారులు పెడుతున్న ఇబ్బందుల వలన తమ కుటుంబం మానసిక స్థైర్యాన్ని కోల్పోతూ ఆందోళన చెందుతున్నామని బాధితురాలు సూర్య కుమారి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కలిగిరి లో బట్ట శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకుంటే మాకేమిటి సంబంధం విశాఖపట్నం భీమిలి పోలీస్ స్టేషన్లో ఆయన చావుకు మేము కారణమంటూ పోలీసులు ఎలా కేసు నమోదు చేస్తారంటూ మరియు మహిళలని కూడా చూడకుండా భీమిలి పోలీసులు ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తల దించుకునేలాగా ఉందంటూ సూర్యకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. టీచరుగా పనిచేస్తున్న మా బంధువుల సైతం ఈ కేసులో ఇరికించి స్టేట్మెంట్ రికార్డు చేయాలి రమ్మంటూ నమ్మ బలికి, ఆమె ఒక మహిళను చూడకుండా ఉద్యోగస్తురాలని రిమాండ్ కు తరలించిన ఘనత భీమిలి పోలీసులు చేశారని. అయితే ఈ కేసు మాత్రం ఒకరికి ఫేవరెట్ చేయాలని మరొక కుటుంబాన్ని నడిరోడ్డు మీదకి లాక్కొచ్చారని ఇదంతా భీమిలి పోలీసులు ఒక ప్లాను ప్రకారమే చేశారని బాధితురాలు అక్రమాన్ని సూర్యకుమారి, విజయవాడ భవానిపురం వేదిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్నీటిపర్వంతో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది షేక్. ఇంతియాజ్ మాట్లాడుతూ భీమిలి పోలీసులు చేసిన చర్యలు వల్ల ఒక కుటుంబం రోడ్డున పడిందని, వారు రాజకీయ ఒత్తిళ్లకు తలంచి సూర్యకుమారి నుండి ఆమె కోడలికి నష్టపరిహారంగా భారీ ఎత్తున ముట్ట చెప్పేందుకు బాధితులను పోలీసులు బెదిరించారని, భీమిలి పోలీసుల మాట వినలేదని కావాలనే వారిని ప్లాన్ ప్రకారం ఈ కేసులోఇరికించారని, నెల్లూరు జిల్లా కలిగిరి ప్రాంతంలో బొట్ట శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకుంటే, నా క్లైంట్లకు ఏమి సంబంధం ఉందని, బట్ట శ్రీనివాసరావు కుటుంబంతో సంవత్సరం కాలంగా నా క్లైంట్ ఎటువంటి సంబంధాలు కొనసాగించట్లేదని. విశాఖపట్టణం భీమిలిలో ఉంటున్న నా క్లైంట్ అక్రమాన్ని సూర్యకుమారి పై కేసు ఎలా నమోదు చేస్తారని, ఇదంతా కావాలనే ప్లాన్ ప్రకారం చేశారని, ఇందులో కుట్ర కోణం దాగి ఉందని భీమిలి పోలీసులనీ మాత్రం ఈ కేసులో వదిలిపెట్టేది లేదని, చట్టపరంగా పోలీసులు పై యుద్ధం చేస్తామని బాధితులుగా అండగా ఉంటాన ని విలేకరుల సమావేశంలో సీనియర్ న్యాయవాది ఇంతియాజ్ తెలిపారు.

## పెంచలకోన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దారపనేని, బైరెడ్డి



**కనిగిరి ఫిబ్రవరి 4 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మంగళవారం, శ్రీ సూర్య జయంతి రథసప్తమి సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ పండుగలకు, పర్వదినాలకు విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని మాఘమాసం శుక్లపక్షం సప్తమి తిథి రోజున లోకానికి వెలుగును ప్రసాదించే సూర్య భగవానుడు జన్మించాడని మన శాస్త్రాలు చెబుతున్నాయని, సూర్యుడు రథాన్ని ఎక్కి తన దిశ నిర్దేశాన్ని మార్చుకున్న రోజు రథసప్తమి అని, సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించడం వలన పాపాలు విముక్తమవుతాయని, అనారోగ్యాలు తొలగిపోయి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రజలకు అపారమైన నమ్మకమని దారపనేని, బైరెడ్డి పేర్కొన్నారు. టి ఎన్ ఎస్ వి ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోకనాయుడు బాబు, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, యరసింగ్ రాయుడు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## సూర్యారాధనతో మనో వికాసం

**వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**



**విజయవాడ సెంట్రల్, ఫిబ్రవరి 4 (వార్తప్రభ)**సూర్యారాధన వల్ల మనో వికాసం కలుగుతుందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. రథసప్తమిని పురస్కరించుకొని మంగళవారం బుడమేరు వంతెన వద్దనున్న శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయము నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమస్త జగతికీ మూలాధారం.. కాలానికి అధిపతి అయిన సూర్యభగవానుడిని పూజించేందుకు మేలైన రోజు రథసప్తమి అని మల్లాది విష్ణు పేర్కొన్నారు. హిందువులు మాఘ శుద్ధ సప్తమి రోజు రథసప్తమి పండుగ జరుపుకుంటారని.. సకల జగత్తుకి వెలుగునిచ్చే సూర్యుడు రథాన్ని ఎక్కి తన దశ నిర్దేశాన్ని మార్చుకునే రోజు రథసప్తమి అని తెలిపారు. అలాంటి సమయంలో చేయాల్సిన కొన్ని పనులు చేయటం వల్ల ఆరోగ్యం వృద్ధి చెందటమే కాకుండా.. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుందన్నారు. సూర్యారాధన చేయడం వల్ల సద్గుణం, మానసిక, శారీరక బలం కలగడమేకాక సర్వపాపాలూ తొలగుతాయన్నారు. ఆ సూర్యభగవానుడి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరికీ శాంతి, ఆనందం, సంపద, ఆరోగ్యం కలగాలని.. అలాగే అభయ ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## వార్డులోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం

**- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 4 (వార్తప్రభ )**పట్టణంలోని దుర్గాపురం వార్డ్ లో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య స్థానికుల నుంచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రధానంగా కరెంట్ లో వోల్టేజ్ కారణంగా ఇబ్బంది పడుతున్నామని అదేవిధంగా వీధులలో కరెంటు పోల్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సంబంధిత అధికారులతో మాట్లాడారు. వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. అంతేకాకుండా వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాతయ్య అధికారులను ఫోన్ లో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైదా కౌన్సిలర్స్ ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వర రావు,గింజుపల్లి వెంకట్రావు, నకిరకంటి వెంకట్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వేదులపూరి సైదా, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య మరియు నాయకులు దువ్వల రామకృష్ణ, చిలుకూరి కార్తీక్, గుంజుపల్లి కృష్ణ, మోపిదేవి నాగబాబు, కొల్లు గోపి తదితరులు పాల్గొన్నారు.

## ,గ్రాడ్యుయేట్ల భవిష్యత్తు కోసం ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపిద్దాం-ఎం ఎన్ ఆర్,



**రెడ్డిగూడెం ఫిబ్రవరి 4 (వార్తప్రభ)**:రెడ్డిగూడెం లో మనందరం కలిసి కృషి చేసి అలపాటిని గెలిపిద్దాం అని రెడ్డిగూడెం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత శక్తిని ముందుకు తీసుకెళ్లడానికి మరియు వారి కలలను సాకారం చేయడానికి పూర్తి మద్దతు ఇస్తున్న రాజేంద్రప్రసాద్ ని గెలిపించడం ద్వారా, గ్రాడ్యుయేట్లకు మరింత అవకాశాలు మరియు మెరుగైన భవిష్యత్తును సృష్టించడం, కలిసి పని చేద్దాం, అని భవిష్యత్తును మరింత ప్రకాశవంతంగా తీర్చిదిద్దుకుందాం అని ఆయన అన్నారు. గ్రాడ్యుయేట్ల భవిష్యత్తు కోసం కలిసి కృషి చేద్దాం అన్నారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నాయకత్వంలో రాజేంద్రప్రసాద్ ని గెలిపించి, యువతకు మెరుగైన అవకాశాలు సృష్టిద్దాం అన్నారు. కలలను నిజం చేసుకోవడానికి మనం అందరం కలిసి పని చేసి రాజేంధ్రప్రసాద్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, పిడపర్తి మోహన్ రెడ్డి, జానలపాటి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం వ్యాప్తి కి కేంద్రంగా వింత శోభతో మిరుమిట్లు గోలుపుతున్న విజయకీలాద్రి







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సనాతర ధర్మ పరివ్యాప్తిలో భాగంగా భక్తజనులతో కిట కిట లాడుతున్న సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో 8వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గుంటూరు జిల్లా సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో 8వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమై అత్యంత వైభవంగా, ఆధ్యాత్మికత, భక్తిభావం ఉట్టిపడేలా జరుగుతూ భక్తుల్ని అలరిస్తున్నాయి. ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠ, గరుడహోమం, దేవతాహ్వానం, శేషవాహనసేవ కార్యక్రమాలు పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలకి వేలాదిమంది భక్తులు విచ్చేసి స్వామి వారి మంగళ ప్రవచనాలు అందుకుంటున్నారు. నాల్గవరోజైన మంగళవారం ఉదయం ఆదిత్య హృదయం పారాయణ ఎంతో కమనీయంగా జరిగింది. ఈ పారాయణ కార్యక్రమంలో భక్తులు వందలాదిగా పాల్గొని సూర్యభగవానుణ్ణి పారాయణతో ఆరాధించారు. ఆలయ నిర్వాహకులు కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమాల విజయవంతానికి ఆలయ మేనేజర్ వెంకటాచారి ఎంతో కృషి చేస్తున్నారని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఝాన్సీ రెడ్డి సమాజంలో వ్యక్తి కాదు ఒక శక్తి

**పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన ఖమ్మం, నల్లగొండ, జిల్లాల ప్రముఖులు..**





**తొర్రూర్ ఫిబ్రవరి 4 (వార్తా ప్రభ)**పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రముఖ సామాజిక సేవకురాలు, ప్రజా నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి ఖమ్మం వరంగల్ జిల్లా ప్రముఖులు శ్రీశ్రీ శ్రీ హోటల్లో మంగళవారం ఆమెను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ముఖ్యులు గన్నారపు లక్ష్మీనారాయణ శారద రాజగోపాల్ లు ఉన్నారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఖమ్మం నల్గొండ జిల్లాల పరిధిలోపేదలకు, అనాథలకు, వృద్ధులకు, విద్యార్థులకు వారు అందించిన సహాయ సహకారాలు మరువలేని అన్నారు. ఝాన్సీ రెడ్డి అనునిత్యం సామాజిక సేవలో మరింత ముందుకు వెళ్లాలని, ప్రజల సంక్షేమం కోసం ఆమె చేపడుతున్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ వారి మద్దతు ఉంటుందని అన్నారు. గత కొంతకాలంగాసమాజ సేవలో ఎంతో ముందున్న నాయకురాలు గా ఆమె చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు ఎంతో మందికి మేలు చేస్తున్నాయన్నారు. ఈ రోజు ఆమెను సత్కరించడం మాకు గర్వకారణం అని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో ఏమీ ఆశించకుండా, స్వచ్ఛందంగా పని చేసే వ్యక్తిత్వం ఉన్న మనసున్న మహారాణి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అని పేర్కొన్నారు. ఝాన్సీ రెడ్డి నేటి మహిళా లోకానికి శక్తి అని చాటుతూ, ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు అని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మాపై మా కుటుంబం పై మేము చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తుంచుకొని ఇంత గొప్పగా సత్కరించినందుకు ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మీరు అందించిన మద్దతు, అభిమానమే నా బలంగా నిలుస్తోంది అని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పని చేయడం నా అదృష్టంగా పేదలకు సహాయం చేయడం, విద్యార్థులకు మార్గదర్శనం చేయడం, మహిళల హక్కుల కోసం పోరాడటం ఇవి నా ప్రధాన లక్ష్యాలు అని వివరించారు. దానిలో భాగంగానేపాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో నా కోడలు యశస్విని రెడ్డి ఎమ్మెల్యే గా గెలిపించుకొని నియోజకవర్గ లో అనేక అభివృద్ధి సేవ కార్యక్రమాలు చేపడుతున్నాం అని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా గొప్ప స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ ఎంపీపీ రామిశెట్టి.

**వైసిపి రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షుడిగా కోమటి విష్ణు వర్ధన్ నియమించడంపై ధన్యవాదాలు.**



**ముదినేపల్లి ఫిబ్రవరి 4 (వార్తా ప్రభ)** ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులుగా కోమటి విష్ణు వర్ధన్ నియమించిన సందర్భంగా, కైకలూరు మాజీ శాసనసభ్యులు ఆధ్వర్యంలో ఈరోజు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఏలూరు జిల్లా అధ్యక్షులు కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు,రాష్ట్ర మాజీ మంత్రి విడుదల రజినితో కలిసి జగన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎంపీపీ ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ,ముదినేపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ, కలిదిండి మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బత్తిన కిషోర్,మర్రివాడ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సమయపాలన పాటించని ఉపాధి హామీ టేక్నికల్ అస్టెంట్లు

**- విధుల్లో నిర్లక్ష్యం, సమయపాలన లో ఇష్టారాజ్యం**
**- జిల్లా అధికారి,డిఆర్ డిఓ,ఎంపిడిఓ వివరణ**

**దంతాలపల్లి,ఫిబ్రవరి 4 (వార్తా ప్రభ):** విధుల్లో నిర్లక్ష్యం చేయకూడదని ఓ పక్క జిల్లా స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇవేవీ పట్టనట్లు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ని ఉపాధి హామీ టెక్నీకల్ అస్టెంట్ లు ముగ్గురు, సమయానికి రాకుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. గతంములో11 గంటల వరకు రాకపోవడం ఎంపిడిఓ వివేక్ రామ్ కు తెలియజేసిన, ఆయన మాట వినకుండా,మంగళవారం కార్యాలయనికి టెక్నీకల్ అస్టెంట్లు హాజరు కాలేకపోతున్నారు. మంగళవారం ఉదయం 10 గంటల 40 నిమిషాలు దాటిన కార్యాలయంలో ఏ ఒక్కరు హాజరు కాకుండా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తులకు ఎంపీడీవో సిబ్బంది కోసం నిరీక్షిస్తున్నారు,జిల్లా డిఆర్ డిఓ,ఎంపీడీఓ వివేక్ రామ్,ను వివరణ కోరగా తగు చేర్యాలు తీసుకుంటామని తెలియజేసారు

# అన్ని వర్గాల అభివృద్ధి చేయంగా ప్రజా రంజక కేంద్ర బడ్జెట్

**- బిజెపి ఇన్చార్జ్ ఏం.రవికుమార్ యాదవ్**




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ)** :శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి,నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ లింగంపల్లి డివిజన్,మసీద్ బండ చౌరస్తాలో మోదీ చిత్ర పటానికి రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి పాలాభిషేకం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,శేరిలింగంపల్లి కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత 2025-2026 మోదీ ప్రభుత్వ 12వ పూర్తిస్థాయి బడ్జెట్ అని, 2014 నుంచి ఎన్నో సంస్కరణలు, ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని వాటి ఫలితాలు ఇవాళ స్పష్టంగా కనబడుతున్నాయాన్నారు,విద్య, వైద్యం,మౌలికవసతుల రంగంలో ఫలాలు కనబడుతున్నాయాన్నారు,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 95% పథకాలు తెలంగాణకు లబ్ధి చేకూరుస్తున్నాయి, రాష్ట్రం అభివృద్ధికి కేటాయింపులు పెంచడం గర్వించదగ్గ విషయమన్నారు,ముఖ్యంగా పేద మధ్య తరగతి వారి కోసం రూ. 12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు,పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులు,దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు,వృద్ధి కేంద్రాలుగా పట్టణాల అభివృద్ధికి రూ. లక్ష కోట్లతో ప్రత్యేక మిషన్కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా తెలంగాణకు లబ్ధి చేకూరుతుందని తెలుపుతూ. అంతేకాకుండా మోడీ ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ,రాష్ట్రాల వాటా పన్నుల మొత్తాన్ని రూ.27 వేల కోట్ల నుండి రూ.30 వేల కోట్లకు పెంపుకు కృషి చేశారు,హైదరాబాద్కు ప్రత్యేక నిధులు అందిస్తూ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.10వేల కోట్లు అమృత్ పథకానికి రూ.10 వేల కోట్లు,125 కోట్లు అర్బన్ లోకల్ బాడీస్ అందించింది అన్నారు,ఆయుష్మాన్ భారత్ నిధుల పెంపు 70ఏళ్ళు పైబడిన వారికి ఆర్థిక స్తోమత సంబంధం లేకుండా వైద్యం అందించడంలోనూ ప్రత్యేక దృష్టి సాధించడమే కాకుండామహిళా సాధికారతకు ప్రత్యేక నిధులు,రహదారులు ,రైల్వే మార్గాల కొరకు ప్రత్యేక నిధులు భద్రాచలం,మేడారం సమ్మక్క సారక్క ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు బోనాలు,బతుకమ్మ పండుగలకు,కేంద్ర ప్రభుత్వ నిధులు ఇలా మోదీ పాలనలో దేశ అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల గౌడ్,ఎల్లేష్,ఆంజనేయులు సాగర్,కిషోర్,ఆకుల లక్ష్మణ్, మాణిక్ రావు,రమణయ్య,సత్యనారాయణ, శ్రీశైలం కురుమ,వెంకటస్వామి రెడ్డి,రమేష్,శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్,రాజు,గణేష్ ముదిరాజ్,శివారెడ్డి,బాబు ముదిరాజ్,ప్రేమ్,శ్రీనివాస్ యాదవ్,కుమార్ యాదవ్, రాయల్,మొదలగు వారు పాల్గొన్నారు.

# వరి పంటలో తెగుళ్ల పై రైతులు జగ్రత్తలు పాటించాలి

**- వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈఓ)ఇరుగు ఉదయ్ కిరణ్**



**దంతాలపల్లి ఫిబ్రవరి04 (వార్తా ప్రభ)** మండలం లోని తూర్పు తండ గ్రామంలో వరి పంట క్షేత్రలను పరిశీలించిన ఏఈఓ ఇరుగు ఉదయ్ కిరణ్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా జింక్ దాతులోపలను గుర్తించడం జరిగింది జింకు లోపాన్ని నివారణ కొరకు జింకు సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటి కి కలిపి పిచికారి చేసుకోవాలి,కలుపు నివారణ కోసం నాటిన 15 నుండి 20 రోజులకు సై హాలో పాప్ బ్యూటైల్ రెండు వందల ఏభైనుండి 3 వందలఎంఎల్, మెట్ సెలఫురాన్ మీథైల్ంక్లోరీమురాన్ ఇతేల్ అనే మందును ఎనిమిది గ్రాములు రెండు వందల లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలిని తెలియజేసారు.అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉంది అగ్గి తెగులు లక్షణాలు గమనించినట్లయితే ట్రై సైక్లోజల్ 0.6 గ్రా లీటరు నీటికి కలిపి విచికారి చేసుకోవాలి.యాసంగి వరిలో కాండం తొలిచే రెక్కల పురుగు ఉధృతిని గమనించడం జరిగింది, దీనికిగాను 15 రోజుల పంట వయసు లేదా పిలక దశలో ఉన్న వరిపైరులో కార్బో ఫ్లూరాన్ 3జి గుళికలు ఎకరానికి 10 కేజీలు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి 8 కేజీలు , లేదా క్లోరంత నిలిప్రోలు గుళికలు ఎకరానికి 4కేజీఇసుకలో కలిపి బురదపదునులో చల్లుకోవాలిని రైతులకు వివరంగా చెప్పారు. ప్రస్తుత పరిస్థితులపై తగు సూచనలు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో వ పలువురు,రైతులు పాల్గొన్నారు.

# గుప్పెడంత గుండెకు కొండంత అండగా షేక్ రాజాసాహెబ్ ఆసుపత్రి

**ఇకనుంచి ఈ ఆసుపత్రిలో గుండె పోటు బాధితులకు అందుబాటులో సకాలంలో ఇంజక్షన్లు**
**అన్ని రకాలుగా రుగ్మతలకు నివారణ సంజీవనిలా షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి**




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అకస్మాత్తుగా గుండె పోటు బాధితులు ఇకనుండి ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీసి లక్షలాది రూపాయలు వెచ్చించి వైద్యం పొందాల్సిన బాధలు, ఆందోళనలు పరిష్కరించడానికి కొత్తపేట లోని షేక్ రాజాసాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి అన్ని రకాలుగా సిద్ధమైనది. ఐతే ప్రైవేటు ఆసుపత్రిలో లక్షలు ధార పోసినా ప్రాణాలు నిలుస్తాయనేది గ్యారెంటీ లేదు ఇప్పుడు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని నివాసులు, విజయవాడ రూరల్ ప్రాంతాల్లో వారు ఉచితంగా వైద్య సేవలు పొందడమే నేడు ప్రభుత్వం అందిస్తున్న సంజీవని లాంటి కానుక అందుబాటులోకి వచ్చింది.ఎవరైనా గుండె పోటుకు గురైన సందర్భంలో మొదటి గంటలో వారికి అందించే చికిత్స ఎంతో కీలమని, ఆసమయంలో స్పందిస్తే రోగిని ప్రాణాపాయం నుంచి రక్షించుకోవచ్చని డీసీహెచ్ఎస్ డాక్టర్ బీ.సీ.కే నాయకపేర్కొన్నారు. మంగళవారం కొత్తపేటలోని షేక్ రాజాసాహేబ్ ఆరోగ్యం కేంద్రంలో గుండె సంబంధితవ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుండెపోటు జాగ్రత్తలు సంబంధించిన పోస్టర్లకు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న డాక్టర్బీ.సీ.కే నాయక్ మాట్లాడుతూ చాలవరకు గుండె సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన లేకపోవడంతోనే ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చాతిలో నొప్పిగా ఉంటే గ్యాస్ నొప్పిఅంటు ఎవరికి వారే నిర్ధరణ చేసుకుని సకాలంలో చికిత్స పొందలేక పోవడం ఎక్కువగా జరుగుతుందన్నారు. కాబట్టి గుండె పాటుపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉంటే ఎంతో మందిని కాపాడవచ్చునిఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బంది, అశ వర్కర్లకు సూచించారు. ముఖ్యంగా గుండె పోటుకు గురయేమన పరిస్థితిలు, లక్షణాలు, చికిత్స విధానం తదితర వాటిపై క్లుప్తంగా వివరించారు. అలసటగా ఉండటం,చాతిలో నొప్పి, చమటలు పట్టడం, ఎడమ చెయ్యి, దవట లాగేస్తున్నట్లు అనిపించడం తదితర లక్షణాలుఉంటే గుండె సమస్యలుగా గుర్తించి ఆశ వర్కర్లు దగ్గరలోని పీహెచ్సీలు, లేదా ప్రభుత్వ ఆసుపత్రికితరలించి తగిన పరీక్షలు నిర్వహించి చికిత్స అందజేయాల్సిందిగా సూచించారు. మొదటి గంటలోనేవ్యాధిని గుర్తిస్తే రూ. 45 వేల విలువ చేసే ఒక ఇంజక్షన్ ఇవ్వడంతో వారిని ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆ ఇంజక్షన్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యకార్యకర్తలు వీటిపై పూర్తి అవగాహనతో ఉండాల్సిందిగా సూచించారు. అనంతరం గుండెకు బరోసా పేరతో ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్ను ఆయన అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ మెడికల్ఆఫీసర్,సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి కిరణ్, డాక్టర్ దుర్గానాగేంద్ర, ఆరోగ్య సిబ్బంది, అశ వర్కర్లు పాల్గొన్నారు. కాగా ఒకప్పటి ప్రసూతి ఆసుపత్రి నేడు మినీ జనరల్ ఆసుపత్రిగా రూపు రేఖలు మార్చుకొని అన్ని రకాల రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం హర్షణీయమే.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**తొలి ప్రాధాన్యత ఓటుపై అవగాహన కల్పించాలి.**
**జగన్మోహన్ రెడ్డి అనే దుష్టశక్తిని శాశ్వతంగా సాగనంపాలి**
**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**




**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 04(వార్తా ప్రభ ప్రతినిధి):-**జగన్మోహన్ రెడ్డి అనే దుష్టశక్తిని ఒకసారి భూమిలో పాతిపెడితే సరిపోదని శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని ఎం.వి.ఆర్ కళ్యాణమండపంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యుని ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యుల ప్రత్యేక ఆత్మీయ సమావేశం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ముందుగా అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు మాట్లాడితే జగన్మోహన్ రెడ్డి అంతర్జాతీయ నేరస్తుడని,అతను చాప కింద నీరులా ఎన్నో కుట్రలు పన్నుతూ ఉంటాడని, కూటమి కుటుంబ సభ్యులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ నూతులపాటి బాలకొటేశ్వరరావు (బాల) పాల్గొన్నారు. ఈ సమావేశంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు మాట్లాడితూ జగన్మోహన్ రెడ్డి అంతర్జాతీయ నేరస్తుడని, అతను చాప కింద నీరులా ఎన్నో కుట్రలు పన్నుతూ ఉంటాడని, కూటమి కుటుంబ సభ్యులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూఎన్డీఏ కూటమి బలపరిచిన ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా)ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయం తథ్యమన్నారు. మైలవరం నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 13,510 గ్రాడ్యుయేట్ ఓటర్లను నమోదు చేసినందుకు ముందుగా ఎన్డీయే కూటమి కుటుంబ సభ్యులను అభినందించారు. ఓటు నమోదు చేయించటం ఎంత ముఖ్యమో, ఆ ఓటర్ పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేసే విధంగా కూడా చూడటం కూడా అంతకంటే ముఖ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు వ్యత్యాసం వుంటుందన్నారు. ఓటర్లకు తొలి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు సూచించినట్లు ప్రతి 30 మంది ఓటర్లుకు ఒక పరిశీలకుడిని నియమించాలన్నారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 450 మంది పరిశీలకులను నియమించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్, బూత్, ఇన్చార్జీలు, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి, నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# రంగమ్మ చూడమ్మా

**తల్లి వింత కోరికలను నెరవేర్చిన కుమారులు**



**మచిలిపట్నం ఫిబ్రవరి 4 (వార్తప్రభ)**పెడన మండలం ముచ్చర్ల గ్రామంలో ఓ వింత ఘటన చోటుచేసుకుంది. ఇటీవల కాలంలో రక్త సంబంధాలు, బంధాలు, బంధుత్వాలపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుంది. బతికున్న సమయంలోనే కుటుంబ సభ్యులను వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోకుండా వదిలి పెట్టిన, వృద్ధాశ్రమాలలో చేర్పించిన ఘనులు ఉన్నారు. ఇలాంటి సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. కంప్యూటర్ యుగంలో అందరూ బిజీగా ఉండి డబ్బుకు విలువిస్తున్నారు తప్ప బంధానికి, బంధుత్వానికి విలువ ఇవ్వడం లేనని కొంతమంది వాపోతున్నారు. రక్తసంబంధం కలిగిన అన్నదమ్ములే డబ్బు కోసం కొట్లాడుకొని విడిపోయే ఘటనలు కూడా నిత్య జీవితంలో చూస్తూనే ఉన్నాం. పెడన మండలం ముచ్చర్ల గ్రామంలో రంగమ్మ అనే వృద్ధురాలు కోరిక స్థానికులను ఔరా అనిపించింది. వయస్సులో ఉన్న సమయంలో డబ్బు సంపాదించి కుమారులకు ఆస్తులను కూడగట్టి ఇచ్చింది. ఇప్పుడు ఆమె వృద్ధాప్యంలో ఉంది. అయితే ఆ వృద్ధురాలు మనసులో ఒక ఆలోచన పుట్టింది. ఆలోచన వచ్చిన వెంటనే దాన్ని ఆచరణలోకి తీసుకురావాలని తన కుమారులతో మాట్లాడింది. ఆమె బతికి ఉన్న సమయంలో కుమారులు తల్లి కోసం వంతులేసుకోవడం చూసి, ఆమె మనసు గాయపడినట్లు అనిపించింది. ఇదే తరువాయి నేటితరం కుమారులను చూసినా ఆమె తనకు వచ్చిన ఆలోచన మంచిదే అని అనిపించింది. తన కుమారును పిలిపించుకొని, ఆమె మరణ అనంతరం ఆమె పెదకర్మ అనంతరం నిర్వహించే భోజనాలు తన కుమారులు నిర్వహిస్తారా? నిర్వహించరా? ఒకవేళ నిర్వహిస్తే ఘనంగా నిర్వహిస్తారా? లేక తూతూ మంత్రంగా నిర్వహిస్తారా? ఎలా నిర్వహిస్తారో అని భయపడి, ఆమె మదిలో పుట్టిన ఆలోచన ను కార్యరూపం దాల్చాలని కుమారులకు ఆర్డర్ వేసింది. ఆమె బతికుండగానే ఆమె పెద్దకర్మ అనంతరం నిర్వహించే భోజనాలు గ్రామంలో కుమారులు ఎలా నిర్వహిస్తారో తను చూడాలనుకుంది. ఆ గ్రామంలో గొప్పగా జీవించిన ఆ తల్లి పెద్దకర్మ అనంతర భోజనాలు గ్రామ ప్రజలకు సరిగ్గా పెడతారో లేరోనని భావించి తన కుమారులను పిలిపించి ఆమె బతికి ఉన్న సమయంలోనే పెద్ద కర్మ భోజనాలు నిర్వహించాలని ఆజ్ఞాపించింది. ఇలాంటి కోరిక ఒక తరహా కొత్తదే కావచ్చు కానీ వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లి చివరి కోరిక ను గౌరవించడం తమ కర్తవ్యం గా భావించారు కుమారులు. ఇదే మొదలుకొని ఆ కుమారుల తల్లి పెద్దకర్మ సమయంలో నిర్వహించే భోజనాలు గ్రామంలో నిర్వహించే విధంగా గ్రామస్తులకు ఆహ్వానాలు అందించారు. భోజనాలు గొప్పగా ఉండాలని భావించినా తల్లి బతికి ఉండగానే యాట మాంసం, కోడి జాయింట్ , చేపలు, రొయ్యల కూరతో గుమగుమలాడే బిర్యానీతో గ్రామస్తులకు విందును ఏర్పాటుచేసి భోజనం పెట్టారు. ఆ వృద్ధురాలు బతికి ఉండగానే పెద్దకర్మ సమయంలో నిర్వహించే భోజనాలు నిర్వహించి తన తల్లి కోరికను కుమారులు తీర్చి ఆనందాన్ని కలిగించారు. ఇది వినడానికి చదవడానికి ఆశ్చర్యంగా ఉన్న జరిగింది మాత్రం యదార్ధ సంఘటన ముచ్చర్ల గ్రామస్తులు సంతృప్తిగా భోజనం చేసి ఆ పెద్దావిడను ఆశీర్వదించారు.

## కుల గణన పై తప్పుడు లెక్కలు- ఓబీసీ మోర్చ నాయకులు శ్రీనివాస్ గౌడ్.



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 4(వార్తప్రభ):**తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కులగన లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.మంగళవారం కూకట్ పల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కుల గణన జనాభా లెక్కల పై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతుందని కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి ప్రస్తుతం జనాభా లెక్కలు ప్రకారం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎలక్షన్లను నిర్వహించాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు 7% ఓసిల జనాభా పెరిగినట్టు చూపుతూ మరి బీసీల జనాభా తగ్గించి చూపడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనాభాను తక్కువ చూపుతూ బీసీలను మోసం చేస్తుంది అని అన్నారు. బీసీలను సామాజికంగా రాజకీయంగా అణిచివేసేందుకు చేస్తున్న కుట్ర అని ఆరోపించారు 2014 లో 51 శాతం ఉన్న బీసీలు2024 లో 46 శాతానికి ఎలా తగ్గారని ప్రశ్నించారు. ఇది కేవలం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కాపాడుకోవడం కోసం జరుగుతున్న కుట్రగా శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## వైసిపి రాష్ట్ర రథసారధిని కలిసిన నల్లగట్ల స్వామి దాస్



**విస్సన్నపేట ఫిబ్రవరి 4 (వార్తప్రభ)** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ రథసారథి వైఎస్ జగనమోహనరెడ్డిని తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. తిరువూరు నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వైయస్ జగన్ అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాబోయేవన్నీ మంచి రోజులేనని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ప్రజల పక్షాన పోరాడదాం అని వైయస్ జగన్మోహన రెడ్డి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి తో చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.

## సర్పంచ్ జన్మదిన వేడుకలు ఘనంగా...



**గన్నవరం. ఫిబ్రవరి 4 (వార్తప్రభ).**సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరావు జన్మదిన వేడుకలు సందర్భంగా సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, అధికారులు, స్థానిక సినియర్ లాయర్ తిరివీది వెంకయ్య, టిడిపి నాయకులు, కుటుంబ సభ్యులు, పలువురు పుష్పగుచ్చాలను అందించి స్థానిక గ్రామపంచాయతీ నందు జన్మదిన జన్మ దిన వేడుక ఘనంగా నిర్వహించారు. అనంతరం కేకులు కట్ చేసి మిఠాయిలు పంచారు. సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరావు మాట్లాడుతూ తమ పుట్టినరోజు వేడుకలు ఇంతటి వారి మధ్య ఇంత ఘనంగా నిర్వహించుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. వీరందరికీ, గ్రామ ప్రజలకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. పుట్టినరోజు వేడుకలు పార్టీలకు అతీతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, పంచాయతీ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి భారీ కేటాయింపులపై గుడివాడ బిజెపి నాయకుల హర్షం..



**గుడివాడ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయం నందు భారత ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన కేంద్ర బడ్జెట్ మరియు రైల్వే బడ్జెట్ గురించి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు యర్రపోతు అర్జున్, నందివాడ మండల అధ్యక్షులు వాసుపల్లి రాంప్రసాద్, గుడివాడ వన్ టౌన్ అధ్యక్షులు కేకేడి ప్రసాద్, గుడివాడ పట్టణ ఉపాధ్యక్షులు మామిడాల వెంకట రమణ కుమార్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు అలజంగి ప్రభాకర్ మరియు గంజి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్రానికి ఎక్కువ నిధులు కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రైల్వే అభివృద్ధికి బడ్జెట్లో ఎక్కువ నిధుల్ని ప్రకటించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లకు పార్టీ నేతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన అనేక నిధులు రాకపోవడం వలన రాష్ట్రం వెనుకబడిపోవడం జరిగిందని కానీ నేడు ఎన్ డి ఏ కూటమి లోని తెలుగుదేశం -జనసేన నాయకుల సహకారంతో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్రానికి భారీ ఎత్తున నిధులను కేటాయిస్తుందని రానున్న కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల కృషితో రాష్ట్రానికి మరిన్ని నిధులు రావడం తధ్యమని తద్వారా గత ప్రభుత్వం వల్ల నిర్లక్ష్యానికి గురైన రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్డీఏ హయాంలో భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం జనసేన పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదని ప్రజలందరూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాలని నాయకులు కోరారు.

# కోటి సూర్యగ్రహణాలకు సమానమైన రోజు ఈ రథసప్తమి



**విస్సన్నపేట,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** మాఘ శుద్ధ సప్తమి సూర్యగ్రహణంతో సమానమని రథసప్తమి కోటి సూర్యగ్రహణాలతో సమానమని వేద పండితులు తెలియజేస్తున్నారు. ఈ పండుగ సందర్భంగా అరుణోదయ వేళలలో చేసిన స్థాన జప ఆర్ఘ్య ప్రధాన తర్పణ దానాదులన్నీ అనేక కోట్ల రెట్లు పుణ్యం ఫలాలను ఆయురారోగ్యాలను సంపదలను ఆ సూర్యనారాయణ స్వామివారు ఇస్తారని చెపుతున్నారు. సప్తమి నాడు షష్టి తిది తో కలిపి షష్టి సప్తమి తిధుల యోగమునకు పద్మమని పేరని ఈ యోగము సూర్య దేవునికి అత్యంత ప్రీతికరమని తెలిపారు. సూర్యుడు త్రిమూర్తుల ఏకరూపమని సర్వభూతాలు ఆయన వల్ల ఏర్పడ్డాయని సూర్యుడే పరబ్రహ్మణి సూర్యోపనిషత్తు ద్వారా తెలుస్తోందని సకల చరాసర సృష్టిని చలి చీకటిల నుండి వెలుగులో ఉండే విధంగా నూతన ఉత్తేజాన్ని నింపే సూర్య భగవానునికి కృతజ్ఞతలు తెలియజేసే పండుగ రథసప్తమిగా చెప్పుకుంటామని వేద కాలం నుంచి సూర్య ఆరాధన ఉన్నదని వేదాలలో సౌర సూక్తులు ఆదిత్య హృదయం గాయత్రి మంత్రం మొదలైనవి పటిస్తూనే ఉన్నామని నవగ్రహాలలో సూర్యుడు ప్రధముడే కాకుండా ప్రధానం కూడా అని ఆయన 12 రాశులలో సంచరిస్తూ జీవకోటికి శుభ అశుభ ఫలితాలను కలిగిస్తారని చెప్పారు. మాఘ శుద్ధ సప్తమి నాడు సూర్య రథం ఉత్తరం దిక్కు వైపు తిరుగుతుందని అందుకే మాఘశుద్ధ సప్తమి రథసప్తమి అని పేరు వచ్చిందని సూర్యుడు జన్మదిన తిదిని పురస్కరించుకొని కోణార్క్ దేవాలయం తో పాటు అరసవిల్లి సూర్య దేవాలయం మన ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం నరసాపురం సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో కూడా రథసప్తమి వేడుకలను రంగ రంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుందని వేద పండితులు తెలియజేశారు. శాస్త్రోత్తంగా వేదమంత్రాలు సాక్షిగా అగ్నిని ఏర్పాటు చేసి శ్రేష్టమైన ఆవుపాలతో క్షీరఅన్నాన్ని తయారు చేసేందుకు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతుల సహకారంతో వందలాదిమంది భక్తులు పాలుపంచుకున్నారు. సూర్యదేవునికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలు పూర్తి చేసిన అనంతరం తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# ఈనెల 14న 'తల' చిత్రాన్ని ఆదరించండి




**విజయవాడ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** తాను దర్శకత్వం వహించిన తల చిత్రం తెలుగు, తమిళ ఇండస్ట్రీలో సంచలనాలు సృష్టించనుందని దర్శకుడు అమ్మ రాజశేఖర్ తెలిపారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈనెల 14వ తేదీన ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నామని ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు. బందర్ రోడ్డు లోని ఒక హోటల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు, కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ తన కుమారుడు రాగిన్ రాజ్ ను హీరోగా పరిచయం చేస్తూ తల అనే చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ చిత్రం కోసం రెండేళ్ల పాటు కుటుంబమంతా కష్టపడినట్లు తెలిపారు. ఈ చిత్రం ద్వారా తెలుగు, తమిళ ఇండస్ట్రీలో అమ్మ రాజశేఖర్ కచ్చితంగా కం బ్యాక్ ఇస్తారని ఆయన ప్రేక్షకులకు తెలియజేశారు. ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయని, హీరో హీరోయిన్స్ మధ్య వచ్చే ప్రేమ రొమాంటిక్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని చెప్పారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడుగా కూడా పని చేశారని వివరించారు. పూర్తిస్థాయి మాస్ అండ్ యాక్షన్ చిత్రాన్ని తెలుగు తమిళ ప్రేక్షకుల వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 14వ తేదీన లవ్ అండ్ యాక్షన్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఆయన తెలియజేశారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. విజయవాడ నగరం నుంచి తమ చిత్ర ప్రమోషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హీరో రాగిన్ రాజ్, హీరోయిన్ నోరా ఎస్తేర్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత రాధ రాజశేఖర్ పాల్గొన్నారు.

# సూర్య భగవానుని ఆశీస్సులతో.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే రాము..

● శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో.. రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ● స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి.. చండీ హోమంలో పూర్ణాహుతిని సమర్పించిన ఎమ్మెల్యే..





**గుడివాడ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజల కళ్యాణ సౌభాగ్యాల కోసం, రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందటం కోసం మహా చండీ హోమ పూజలు నిర్వహించడం సంతోషకరమని.. శ్రీ సూర్య భగవానుని దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో రథసప్తమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని.. గుడివాడ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు మరియు అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రవాసాంధ్రుడు భక్తుడు యేలిసెట్టి జగన్ సహకారంతో దేవస్థానం ప్రాంగణంలో విశేష హోమ పూజలు నిర్వహించారు. మంగళ వారం ఉదయం నుండి ఘణాపాటిల పర్యవేక్షణలో విశేష సూర్య ఆరాధన – చండీ హోమ పూజలు, మహారుద్రాభిషేక, నవగ్రహజప, సూర్య యంత్రార్చన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా చండీ హోమ పూజలు ముగిసిన అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య హోమగుండంలో పూర్ణాహుతినీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పేద పండితులు భైరవభట్ల విజయకుమార్, రాజేశ్వర శాస్త్రి, తాసిల్దార్ రామకోటేశ్వరరావు, దేవస్థానం ఈ.వో కందుల గోపాలరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, గుడివాడ పట్టణం టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, పెద్ద సంఖ్యలో భక్తులు, గుడివాడ పట్టణ పురోహిత సంఘ పెద్దలు, వేద పండితులు, పలువురు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద వీధి ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానమందు.. :** రథసప్తమి సందర్భంగా పెద్దవీధి నందు ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో తెంటు రాంబాబు, మరియు సంభంగి రంగారావుల ఆధ్వర్యంలో అన్న సమారాధన అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాని రంగారావు, ఏలూరి వీరయ్య, ఆత్మరి మల్లేశ్వరరావు, వెంపల అప్పారావు, రామకృష్ణ, టైలర్ వెంకట్రావు, పెద్ద సంఖ్యలో, కొత్తపేట మరియు పెద్ద వీధి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో అభివృద్ధి చెందిన గుడివాడగ తీర్చిదిద్దడమే నా లక్ష్యం : ఎమ్మెల్యే రాము

● గత ప్రజా ప్రతినిధులకు భిన్నంగా ఎన్నికల అనంతరం ప్రజల మధ్యనే ఉంటున్న.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాముపై ప్రశంసల వర్షం కురిపించిన సాయి నగర్ కాలనీ ప్రజలు..





**గుడివాడ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** రాబోవు ఐదేళ్లలో గుడివాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ప్రజల నుండి వచ్చిన అర్జీ విజ్ఞప్తి మేరకు గుడివాడ పట్టణం విజయవాడ రోడ్డులోని సాయి నగర్ లో ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే రాముకు వివరించారు. కాలనీ ఏర్పడి 35 ఏళ్లు గడిచిన నేటివరకు రోడ్లు వెయ్యలేదని స్థానికులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు.. అలాగే వీధిలైట్లు సరిగ్గా పనిచేయడం లేదని తెలిపారు. తక్షణమే అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము సాయి నగర్ కాలనీలోని వీధిలైట్లను మరమత్తులు చెయ్యాలని ఆదేశించారు. గత పాలకులు ఎన్నికల్లో మాత్రమే కనిపించే వారనీ, ఎన్నికల తర్వాత కనీసం కలిసేందుకు కూడా తమకు అవకాశం ఉండేది కాదని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు చెప్పారు. ఎన్నికల అనంతరం నిత్యం ప్రజల మధ్య తిరుగుతున్న మిమ్మల్ని చూస్తే మాకు నమ్మకం కలిగడంతోనే.. మా సమస్యలను మీ దృష్టికి తీసుకువచ్చామని స్థానికులు పేర్కొన్నారు. వచ్చే జూలైలోపు కాలనీలో ప్రధాన రహదారి నిర్మాణ సమస్యను పరిష్కరిస్తానంటూ స్థానికులకు ఎమ్మెల్యే రాము హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేసిన స్థానికులు.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం చెంచుపేట, రైలు పేట ఏరియాల్లో ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో స్థానిక టిడిపి నాయకులు పైడీముక్కల వంశీ, నీరుడు సురేష్, అమీర్ భాష, మీరావలి, నాని తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు కొనకళ్ళ ట్రస్ట్ సేవలు




**గుడివాడ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** కొనకళ్ళ సీతయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొనకళ్ళ సీతయ్య ఆయన తండ్రి కీ॥శే॥ కొనకళ్ళ సుబ్బారావు 36వ వర్ధంతిని పురస్కరించుకుని మందపాడు లోని మున్సిపల్ నైట్ షెల్టరులో నివాసం ఉంటున్న వృద్ధులకు చీరలు, లుంగీలు, టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ కొనకళ్ళ సీతయ్య సేవాతత్పరునిగా, రక్తదాతగా, నేత్రదాన ప్రోత్సాహకునిగా గుడివాడ ప్రాంత ప్రజలకు సుపరిచితులన్నారు. ఆయన తండ్రి జ్ఞాపకార్ధం సీతయ్య అందించిన సేవలు కొనకళ్ళ ట్రస్ట్ సేవాతత్పరతను మరింత ఇనుమడింప జేశాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు బొగ్గరపు తిరపతయ్య, కళ్యాణ మందిర నిర్వహణ సంఘం అధ్యక్షులు పోకూరి మోహనరావు, వైశ్య ప్రముఖులు బెజవాడ బాజేశ్వరరావు, తిరివీధి వెంకట సుబ్బారావు, ఆంజనేయులు, చంద్రశేఖరరావు, ఉమామశంకర్, రంగబాబు, దేవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ గా మండవ కృష్ణకుమారి ఎన్నిక

● ఎన్నిక సమయంలో హ్యాండ్ రైజ్ చేయని వైసీపీ అభ్యర్థిని ఓర్సు శ్రీలక్ష్మి ● కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మరియు మున్సిపల్ చైర్ పర్సన్





**నందిగామ, ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు పెట్టింది పేరు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ ,నారాయణ ల నిర్ణయమే మా నిర్ణయం అని ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు.మంగళవారం స్థానిక బాబు జగజ్జీవన్ రామ్ భవనంలో జరిగిన పురపాలక సంఘ ఛైర్ పర్సన్ ఎన్నికల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య ఎక్స్ అఫీషియో సభ్యురాలుగా హాజరయ్యారు.ఆర్డిఓ కే బాలకృష్ణ ఎన్నికల అధికారిగా జరిగిన ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం అన్యూహంగా బీ ఫామ్ ను పదో వార్డు కౌన్సిలర్ మండవ కృష్ణకుమారికి అందజేశారు. వైసీపీ పార్టీ 15వ వార్డుకు చెందిన ఓర్సు శ్రీలక్ష్మి పేరిట బీ ఫామ్ అందజేశారు .పూర్తి సభ్యులు హాజరైన ఈ చైర్పర్సన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని మండవ కృష్ణకుమారికి ఎక్స్ అఫీషియో సభ్యురాలు ఓటుతో కలిపి 15 ఓట్లు రాగా వైసీపీ పార్టీకి చెందిన శ్రీలక్ష్మికి మూడు ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. విచిత్రకరమైన విషయం ఏమంటే వైసీపీ అభ్యర్థినిగా ప్రతిపాదించబడిన శ్రీలక్ష్మి హ్యాండ్ రైజ్ చేయకపోవడం చర్చనీయాంసమైనది. చైర్ పర్సన్ ఎన్నిక అనంతరం విప్ ,ఎమ్మెల్యే సౌమ్య మీడియాతో మాట్లాడుతూ అధిష్టానం మరియు అందరి ఆమోదంతోనే మండవ కృష్ణకుమారిని మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగిందన్నారు .దీనికి సహకరించిన కౌన్సిల్ సభ్యులందరికీ సౌమ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డమ్మీ డమ్మీ అంటూ కూసిన కోయిలలు ఈరోజు డమ్మీ ఎవరు అయ్యారో సమాధానం చెప్పాలని నిలదీశారు.వైసిపి బోర్డును పక్కకు నెట్టి 14 మంది కౌన్సిలర్ల బలంతో నందిగామ మున్సిపాలిటీని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుందని ఆమె ధీమా వ్యక్తపరిచారు.గతంలో వైసీపీ కౌన్సిలర్లు ఆ పార్టీని వీడి దూరంగా వెళ్లి మీ నాయకత్వం పై ఏం మాట్లాడారో రాష్ట్రమంతా తెలుసని హేళన చేశారు. గత రెండు రోజులుగా మా కౌన్సిలర్లు మాకు మద్దతుగానే ప్రతి అడుగులోనూ ఉన్నారని ఆమె తెలిపారు.రాబోయే కాలంలో కూటమి నేతృత్వంలో మునిసిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తంగిరాల సౌమ్య తెలిపారు.

**మండవ కృష్ణకుమారి,చైర్ పర్సన్. ..** నందిగామ పురపాలక సంఘం నూతన చైర్పర్సన్ గా ఎన్నికైన మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ అధిష్టానం,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు కౌన్సిల్ సభ్యులందరికీ ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ,మంత్రులు మరియు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తారని కృష్ణకుమారి తెలిపారు.

# స్నేహా గార్డెన్ లో పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసిన ఎస్ ఐ అర్జున్



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** నందిగామ సబ్ డివిజన్,జగ్గయ్యపేట సర్కిల్,పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో మున్నేరు ఒడ్డున వున్న స్నేహ గార్డెన్ నందు పేకాట ఆడుతున్నారనే సమాచారం తో ఏసీపీ ఉత్తర్వుల ప్రకారం మంగళవారం సబ్ ఇన్స్పెక్టర్ అర్జున్ మరియు పోలీస్ సిబ్బంది దాడి చేసి 10 మంది వ్యక్తులతో పాటు రూ. 1,45,800 రూపాయలు నగదు,8 సెల్ ఫోన్లు దొరికినవి.10 మందిని పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ కు తీసుకురావటం జరిగింది.

# నిడదవోలు నియోజకవర్గ ఎం ఎల్ సి ఎన్నికల పరిశీలకునిగా వేదవ్యాస్



**పెడన,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల పరిశీలకునిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం నుంచి ఆయనకు సమాచారం అందింది.ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబాత్తుల రాజశేఖరం విజయానికి గాను వ్యాస్ కృషి చేయనున్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాడు నిడదవోలు చేరుకున్నారు.

# మన పరిసరాలు మనం శుభ్రంగా ఉంచుకోవాలి..

● కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీ ఓపెన్ నాలాలో మురుగు నీరు నిండిపోయి దుర్వాసన దోమలతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం ఇవ్వగా, జిహెచ్ఎంసి వారు తక్షణమే స్పందించి శుభ్రం చేయించడం జరిగింది. పరిసరాలు శుభ్రం ఉంచుకోవాలనీ లేని ఎడల దోమలు విజృంభించి అనేక విష జ్వరాలు అవకాశం ఉందన్నారు. కాలనీ ప్రజలకు ప్లాస్టిక్ కవర్లు.. వ్యర్థ పదార్థాలు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు మణికంఠ, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పింఛను బదిలీ ఆప్షన్ ఓపెన్ అయింది

**పెడన,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకే మండలంలోని ఒక సచివాలయం నుండి మరొక సచివాలయానికి ఒకే జిల్లాలోని ఒక మండలం నుండి మరో మండలానికి, రాష్ట్రంలో ఒక జిల్లా నుండి మరో జిల్లాకు పింఛను ట్రాన్స్ఫర్ పెన్షన్ బదిలీ చేసుకోవడానికి ఆప్షన్ ఇప్పుడు ఓపెన్ అయింది. ఎవరైనా పింఛనుదారులు పెన్షన్ ట్రాన్స్ఫర్ చేసుకోవాలి అంటే ఎక్కడికి ట్రాన్స్ఫర్ చేసుకోవాలో ఆ సచివాలయం పేరు, సచివాలయం కోడు సచివాలయం మండలం జిల్లాను ప్రస్తుతం పెన్షన్ తీసుకుంటున్న సచివాలయంలో ఉన్నటువంటి వెల్ఫేర్ అధికారులకు తెలియజేసినట్లయితే పింఛను ట్రాన్స్ఫర్ కొరకు దరఖాస్తు మొబైల్ యాప్ లో పెడతారు.

# భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించిన పలగాని వెంకట కోటేశ్వరరావు



**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామి వార్ల మాఘమాస రథసప్తమి మరియు శాంతి కళ్యాణ మహోత్సవ వేడుకలకు విచ్చేయు భక్తులకు పివిఆర్ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ పల్లగాని వెంకట కోటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన చల్లని మంచినీటి సౌకర్య శిబిరాన్ని ఎస్సై కే. శుభశేఖర్ ప్రారంభించి, భక్తులకు మంచినీటి గ్లాసులను అందచేసారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించండి- ఎస్సై పైడి బాబు



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు మండలం లోని గరిశ పూడి గ్రామం టన్నెల్ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారి 216 పై ప్రయాణిస్తున్న వాహనదారులకు మరియు మండల ప్రజలకు రోడ్డు భద్రత వార్షికోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత గురించి తెలిపారు జాతీయ రహదారి 216 పై ఎక్కడో ఒకచోట మచిలీపట్నం నుంచి కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం పల్లిపాలెంవరకు గల పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేస్తూ ద్విచక్ర వాహనాలు మరియు కార్లు లారీలు మొదలైన ట్రాన్స్పోర్ట్ వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ ఖచ్చితంగా పాటించి క్షేమంగా తమ తమ ఇళ్లకు చేరుకోవాలని సూచించారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను విధిగా ధరించాలని కార్లు వంటి వివిధ ట్రాన్స్పోర్ట్ వాహనాలలో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని మరియు మితిమీరిన వేగంతో కాక సాధారణ వేగంతోనే ప్రయాణించాలని తగు సూచనలు చేశారు




# అంతా మా ఇష్టం..

## కబ్జా మీది సహకారం మాది

## దుండిగల్ రెవెన్యూ అధికారుల పనితీరు


కుత్బుల్లాపూర్ దుండిగల్ లోని ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. దుండిగల్ మండల్ చర్చి గాగిల్లాపూర్ సర్వేనెంబర్ 214 అలాగే సర్వేనెంబర్ 120 డిపోచంపల్లి లో ప్రభుత్వానికి సంబంధించిన స్థలాల్లో తమ ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు కబ్జాకోరులు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ ఒక్కో రూమ్ కు లక్షల్లో దండుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన అధికారులు ఇలాంటి కబ్జాకోరులకు అండగా ఉంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. స్థానికులు ఎన్నో మార్లు అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్, రవికుమార్ లకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో విషయం మండల తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. తహసిల్దార్ కూడా స్పందించకపోవడంతో విషయాన్ని మీడియా దృష్టికి తీసుకెళ్లారు స్థానిక ప్రజలు.

- మూడు పువ్వులు ఆరు కాయలుగా ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు
- ప్రభుత్వ స్థలాన్ని రక్షించే రక్షకులా? లేక ప్రభుత్వ భూమిని కాజేసే భక్షకులా...?
- యాక్షన్లు లేవా...ఓన్లీ కలెక్షన్ లేనా..?
- ప్రభుత్వం ఇచ్చే జీతం కన్నా అక్రమ ఆదాయానికి విలువిస్తున్నారా?
- కలెక్టర్ సార్, ఆర్డీవో సార్ జర ఇదర్ దేకో





సర్వే నెంబర్ 120 చర్చి గాగిలాపూర్ నిర్మాణానికి సిద్ధంగా బేస్మెంట్లు, కాంపౌండ్ వాల్






దుండిగల్,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) : అక్రమ నిర్మాణాలపై వార్తాపత్రికలలో కథనాలు ప్రచురించినా ఫలితం మాత్రం శూన్యంగానే ఉంది. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్ ని వివరణ కోరగా మమ్మల్ని వివరణ అడగడానికి మీరెవరు మీకు వివరణ ఇవ్వాల్సిన అవసరం మాకు లేదు అని దురుసుగా సమాధానం చెబుతూ అసలు చర్యలు తీసుకుంటాము లేదో అది మా ఇష్టం మీరెవరు మమ్మల్ని ప్రశ్నించడానికి అని మొరటుగా సమాధానం చెబుతున్నారు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్, ఇక వారి కిందిస్థాయిలో పనిచేసేవారు వీఆర్ఏ ల స్టైల్ మరోలా ఉంటుంది ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి నిర్మాణం చేపడితే వీరికి పండగే పండగ అసలు కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురికాకుండా తమ పై స్థాయి అధికారులకు తెలియజేయాల్సింది పోయి వీరు కూడా కబ్జాకోరులతో చేతులు కలిపి బేరసారాలు సాగిస్తూ ఉంటారు. ఒక్కో నిర్మాణానికి ఒక్కో రేట్ ఫిక్స్ చేస్తూ రెండు చేతుల డబ్బులు సంపాదిస్తూ ఉంటారు. ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన బాధ్యత మండల తహసిల్దార్ స్థాయి అధికారులకు ఉండగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కబ్జాకోరులకు అండగా ఉంటున్నారు అధికారులు. ఇక ఆర్డిఓ, కలెక్టర్ స్థాయి అధికారుల సంగతి తెలిసిందే ప్రభుత్వ స్థలాల కబ్జాల గురించి వార్తాపత్రిక కథనాలతో తమ దృష్టికి తీసుకువచ్చిన వీరు ఏమాత్రం స్పందించిన దాఖలాలు లేవు అందుకే కబ్జా కోరులు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగిస్తూ ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ తమ అక్రమ సంపాదనను మూడు పువ్వులు ఆరు కాయలుగా మలుచుకుంటున్నారు. ఇకనైనా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో స్థాయి అధికారులు తమ కళ్ళకు ఉన్న పొరలను తొలగించి ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.



అక్రమ నిర్మాణానికి కిటికీ మాత్రమే తొలగింపు

సర్వే నంబర్ 214 డిపోచంపల్లి గండిమైసమ్మ







మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో జరిగిన శ్రీ ముత్యాలమ్మ తల్లి– శ్రీ పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
–మంగళగిరి,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) :

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగిన "సాయి సిద్ధార్థ" అధినేత కందుల వెంకట్రావు



కంచికచర్ల,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) : కంచికచర్ల మండల ఆఫీస్ ఆవరణలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో మంగళవారం సాయి సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కందుల వెంకట్రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల. వెంకట్రావు మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులు ఈ ప్రాంత పట్టభద్రులు కోరిక మేరకు ఎన్నికల్లో నిలిచానని తన గెలుపుకు పట్టభద్రులందరూ కృషి చేయాలని కోరుకుంటున్నానని ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించానని నందిగామ కోచింగ్ సెంటర్ ఐఐటీ జేఈఈ విద్యార్థులకు ఉచితం గా శిక్షణ ఇస్తున్నాము అని విద్యపరంగా విద్యార్థులకు ఎల్లప్పుడూ సహృదయంతో అందుబాటులో ఉంటూ మన ప్రాంత విద్యార్థులకు విద్యాబోధనలు చేస్తూ సుదీర్ఘ కాలం నుంచి విద్యాసంస్థల్లో ఉంటున్నామని ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను గెలిచిన తర్వాత నేను చేయబోయే పనులు కూడా ఈ సందర్భంగా తెలుపుతున్నానని ప్రతి రూపాయి విద్యకు దూరంగా ఉన్న విద్యార్థులకు చేరేలా కృషి చేస్తానని నా జీతంలో నుంచి కూడా ప్రతి రూపాయి వారికే ఖర్చు చేస్తానని ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే కృష్ణ గుంటూరు ప్రాంతాలలో నిరుద్యోగు లైన పట్టభద్రులకు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పించేందుకు అవిశ్రాంత కృషి చేస్తాను తెలిపారు.

# పెద్దల ఒప్పందాన్ని అమలు చేయాలి


## ఆశావకుడు ఎంపీటీసీ గద్దల మల్లయ్య



విస్సన్నపేట,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) : స్థానిక మండల ప్రజా పరిషత్ ఎంపీపీ పదవికి సంబంధించి పదవీ కాలాన్ని ఇద్దరు ఎంపీటీసీలు ఆఫ్ ఆఫ్ పరిపాలించే విధంగా వైసిపి పార్టీ పెద్దలు మూజువాని ఒప్పందం జరిగిందని ఆశావహుడు ఎంపీటీసీ గద్దల మల్లయ్య మీడియా సమావేశంలో చెప్పారు. నాడు తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి విస్సన్నపేట మండల వైసిపి సీనియర్ నాయకులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి తదితర పెద్దలు సమక్షంలో ఆనాడు ఒప్పందం కుదిరిందని అమలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# కూటమి నేతల ప్రకటనపై అయోమయంలో ప్రజలు

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డాది..



గుడివాడ,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) : తెలుగుదేశం, జనసేన, బిజేపి కూటమి ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు, బిసిలకు రుణాలు మంజూరు చేస్తున్నామని వారం రోజుల్లో పూర్తి చేయాలని ప్రకటించడం వలన లబ్దిదారులు అయోమయానికి గురి అవుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డాది రాజేష్ విమర్శించారు. ఆన్లైన్ చేసేందుకు ఈసేవకు వెళ్ళగా సైట్ ఓపెన్ అవ్వడం లేదని నిర్వాహకులు చెబుతున్నారన్నారు. ఈ విషయమై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు వడ్డాది శివకృష్ణ తదితరులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై దరఖాస్తుదారుల అయోమయానికి గురికాకుండా పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకో వాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలివాలన్నారు.

# గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యాదవులకు కేటాయించాలి



గిద్దలూరు,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) : గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ పదవి యాదవ సామాజిక వర్గానికి చెందిన ఓబిలిబోయిన. వెంకటయ్యకు కేటా యించాలని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ మంగళవారం నిర్వహించిన సభ లో తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా రాచర్లలో నిర్వహించిన ఒక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ఓటు బ్యాంకు ఉన్న యాదవ సామాజిక వర్గానికి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవి కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే ని , జిల్లా మంత్రివర్యులను కోరారు. మార్కెట్ యార్డ్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రముఖుల పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ చివరి నిమిషంలో సామాజిక వర్గ మార్పు జరిగినది. ఈసారి తప్పకుండా యాదవ సామాజిక వర్గానికి చెందిన పశుసంవర్ధక శాఖలో సీనియర్ వెటర్నరీ ఆఫీసర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వెంకటయ్య కి కేటాయించాలని కోరారు. వీరికి వ్యవసాయం, పశువుల పోషణ మీద పూర్తి అవగాహన ఉంది. నియోజకవర్గ ప్రజలందరినీ కలుపుకొని ముందు తీసుకువెళ్లే తత్వ ఉన్న వ్యక్తి. ఈ పదవిని వెంకటయ్య గారికి ఇవ్వాల్సిందిగా ఈ సభలో పాల్గొన్న యాదవ ప్రముఖులు తీర్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఓ. వెంకటయ్య యాదవ్, గడ్డం పోలురాజు యాదవ్, సాయన్న యాదవ్, వినోద్ యాదవ్, జంగాల బాలయ్య యాదవ్, ఉమామహేశ్వరరావుయాదవ్, బొంత శ్రీనివాసులు యాదవ్, కడియం శ్రీనివాసులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ తిరుపతమ్మ కు భక్తులు సమర్పించిన 111 రోజుల హుండీ ల ఆదాయం..93 లక్షల40 వేలు



పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్, కె. రామ చంద్ర మోహన్ ఆదేశాల ప్రకారం విజయవాడ దేవాదాయ శాఖ వారు డిప్యూటీ చేయబడిన జగ్గయ్యపేట గ్రూప్ టెంపుల్ కార్యనిర్వాహణా ధికారి,సి. జయప్రకాశ్ బాబు పర్యవేక్షణ లో హుండీల లెక్కింపు మంగళవారం నిర్వహించడం జరిగింది, ఈ హుండీలాల్లో 111 రోజులు నుండి భక్తులు చే సమర్పించి న కానుకలు 93 లక్షల 40 వేల 492 రూపాయాలు, అలాగే విదేశీ నగదు యూఎస్ఏ198, :05, యోరో:40., :50.....మిశ్రమ బంగారం 86 గ్రాములు,మిశ్రమ వెండి ఒక కేజీ 350 గ్రాములు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి. డిప్యూటీ కమిషనర్. భూపతి రాజు సత్య నాగ కిశోర్ కుమార్, ఛైర్మన్ జంగాల, శ్రీనివాసర రావు, ఆలయ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, హెుంగార్డ్ లు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి సేవలో మంత్రి పార్థసారథి..





ఆగిరిపల్లి,ఫిబ్రవరి 4 (వార్తాప్రభ) : శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వార్ల మాఘమాస రథసప్తమి మరియు శాంతి కళ్యాణ మహెూత్సవ వేడుకలలో రాష్ట్ర సమాచార మరియు గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించినారు. అనంతరంవేద పండితులు ఆశీర్వాదం తో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంత్రి అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.


## ప్రకటన

కృష్ణాజిల్లా, పోరంకి వాస్తవ్యులు కొండ్రుపాటి కృష్ణయ్య గారి కుమారుడు కొండ్రుపాటి మోహనరావు గారి వల్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునదేమనగా

పైన తెలిపిన నా క్లయింటు కొండ్రుపాటి మోహనరావు, తండ్రి: కృష్ణయ్య గారు, మాగంటి అంజనీ, భర్త: సుబ్రహ్మణ్యం చౌదరి గారి వలన క్రయదస్తావేజు నెం.3973/2003గా మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు అయినది. సదరు దస్తావేజు, నల్లజల రేణుక, భర్త: శ్రీనివాసరావు గారి పేర రిజిష్టరు అయివున్నది. సదరు రేణుక గారు, మోహనరావు గారి పేర ఒక జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ కూడా వ్రాసి యిచ్చినారు. ఇదిలా ఉండగా సదరు మోహనరావు గారు ఆస్థిని అమ్ముటకు, ఈ దస్తావేజు (నెం.3973/2003) ది.27-1-2025న సదరు పై డాక్యుమెంటుతో సహా మరికొన్ని డాక్యుమెంట్సు పోయినవి. అవి మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు సమీపములో ఫోటోస్టాట్ తీసుకొనుటకు వెళ్లగా, పై డాక్యుమెంట్సు పోయినవి. నా క్లయింటు ఆ చుట్టుప్రక్కల విచారించి ఆచూకీ కోసం ఎంత వెతికినా దొరకలేదు. అందువలన సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్సుకుగానీ, దిగువ తెలిపిన అడ్రస్సుకు గానీ స్వయంగాగానీ, పోస్టు ద్వారా గానీ అందజేయగలరని మనవి. పైన తెలిపిన దస్తావేజులలో పై నుదహరించిన ఆస్థిపై ఎటువంటి క్రయ, విక్రయాదులు చేసిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన చర్యలకు అట్టివారు పూర్తి బాధ్యులగుదురని యిందుమూలంగా తెలియజేయడమైనది.

బి.రామకృష్ణ, అడ్వకేట్, ఏపి హైకోర్టు
డిఆర్‌డబ్ల్యుఎ-301, 2వ క్రాస్, 1వ లైన్, దేవీనగర్, విజయవాడ-520003.
సెల్ నెం. 9949264130


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188